అనుదినం.. జనస్వరం

నిజామాబాద్-కామారెడ్డి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

76వ స్వాతంత్ర్య దినోత్సవం,

12 పేజీలు | మంగళవారం 15 ఆగస్టు 2023

నవతెలంగాణ 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

నేడే జెండా పండుగ

- 76వ స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం
- నిజామాబాద్, కామారెడ్డిలో జెండా ఆవిష్కరించనున్న మంత్రి వేముల, స్పీకర్ పోచారం

నవతెలంగాణ-నిజామాబాద్

ఎందరో మహానుభావుల త్యాగాల, పోరాటాల ఫలితంగా దేశానికి 76 ఏండ్ల క్రితం స్వాతంత్ర్యం సిద్ధించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నాడు ప్రజలందరూ ఐక్యంగా పోరాడి దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కల్పించారు. నాటి మహానుభావుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం, వారి ఆశయ సాధనకు కంకణ బద్ధుల ముందుకు కదిలేందుకు అందరికీ అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది వజ్రోత్సవాలను ప్రారంభించింది. ఏడాది పాటు నిర్వహించిన వేడుకలను -2లో

అజరామరం మన స్వాతంత్ర్యం

భారతదేశం సామ్రాజ్యవాదుల చెర నుండి బయటపడి స్వతంత్ర్య దేశంగా అవతరించి 76 సంవత్సరాలైంది. స్వాతంత్ర్య సాధన కోసం నేలకొరిగిన అసంఖ్యాకుల త్యాగనిరతికి పునరంకితమయ్యే ఉద్విగ్న సమయమిది. గాంధీ, నెహ్రూ, పటేల్ అకుంఠిత పోరాట పటిమకు ముందు రాణి లక్ష్మీబాయి, మంగల్ పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ అస్ఫకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, ఉద్ధం సింగ్ వంటి ఎందరో త్యాగధనుల ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం. దేశానికి స్వతంత్రాన్ని సిద్ధించి పెట్టిన అమరవీరులకు భారత జాతి సర్వదా రుణపడి ఉంటుంది. మన స్వాతంత్ర్య సంగ్రామం అజరామరమైనది, శత్రుశేషం లేనిది. చాలా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొంది ఉండవచ్చు, అట్టి స్వాతంత్రం కోసం ఆ దేశ సైనికులు వీరోచితంగా పోరాటం చేసి ఉండవచ్చు, కానీ మన స్వాతంత్ర్య సంగ్రామంలో అసంఖ్యాకమైన ప్రజానీకమే అన్ని రకాల సైన్యం. అహింసా, శాంతి, సత్యాగ్రహాలే ఆయుధాలుగా పోరాడి సాధించిన ప్రత్యేకత ఇది. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు, దాదాపు 12లక్షల మంది చనిపోయి, కోటిన్నర మంది నిరాశ్రయులైన, దేశ విభజన గాయాన్ని మిగిల్చిన ఆంగ్లేయుల దుర్నీతిని ఈ జాతి ఎన్నడు మర్చిపోదు. సంకుచిత వాదనతో మతరాజ్యంగా పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ, ఏడు మతాలు వందలకొలది కులాలతో 22 అధికారిక భాషలు 122 బహుళ ప్రాచుర్యం గల భాషలు, 1600 ఇతర మాట్లాడగలిగిన భాషలతో విరాజిల్లుతున్న భారతదేశం సర్వమతాలకు నిలయమై లౌకిక రాజ్యంగా భిన్నత్వంలో ఏకత్వంగా విరాజిల్లుతున్నది.

200 ఏండ్ల ఆంగ్లేయుల పాలన కన్నా ముందే వందల సంవత్సరాలుగా భారతదేశం విభిన్న కులాలకు, భాషలకు, ఆచారాలకు ఆలవాలమై ఉన్నది. మతమనే ప్రస్తావన అత్యాధునికమైనది. ప్రపంచంలోని అనేక దేశాల మాదిరిగానే భారతదేశంపై కూడా ఎందరో సామ్రాజ్యవాదులు దండెత్తడం, కొంతకాలం పాలన సాగించడం ఆ తర్వాత అది మరొకరి సొంతం కావడం జరిగింది. ఆక్రమించుకున్న ప్రతి ఒక్కరూ తమ మతాన్ని, అభిమతాన్ని, ఆచారాలను అమాయక ప్రజలపై బలవంతంగా రుద్ది బలిపశువులను చేశారు. దేశమంతా వివిధ సంస్థానాలుగా ఉండి, సంస్థానాధీశులు బ్రిటిష్‌కు దాసోహంగా ఉన్న పరిస్థితుల్లో విదేశీ పాలనను వ్యతిరేకించాలంటూ రాజుకుంటున్న ప్రతి పౌరుడి కాంక్షనూ మహాత్మా గాంధీ పెల్లుభికేలా చేసి పోరు మార్గం చూపారు. ఆయన ఆధ్వర్యంలో - కుల, మత, ప్రాంత, ధనిక, బీద అనే తారతమ్యాలు లేకుండా స్వతంత్ర సంగ్రామంలో ఆనాటి ప్రజలంతా పాల్గొన్నారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కోరుకోలేదు. ప్రజా జీవన విధానాలలో మార్పు కోరుకున్నది. బానిసత్వం నుండి విముక్తి కోరుకున్నది. గౌరవప్రదమైన జీవితానికి నిర్దేశిత ఉపాధి లభ్యతను కోరుకున్నది, పాలకుల జవాబుదారీతనాన్ని, ప్రోద్బలాన్ని కోరుకున్నది.

నిజం నిప్పులాంటిది. ఆ నిప్పు కూడా అప్పుడప్పుడు కదల్చకుంటే నివురు గప్పి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. చరిత్రకు సాక్ష్యాలుగా వాస్తవాలు లిఖించబడిన పుస్తకాలను కల్పిత వార్తల వాట్సాప్ ఫార్వర్డింగ్లు రీప్లేస్ చేశాయి. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య సంగ్రామ హీరోలను కనుమరుగు చేసేలా ఒక దుష్ప్రయత్నం జరుగుతోంది. దండెత్తి రాజ్యాలను స్వాధీన పర్చుకున్న నియంతల వలే ప్రజాస్వామ్య యుగంలోనూ సర్వ జనుల సమ్మిళితమైన దేశ చారిత్రక ఐక్యతకు భంగం కలిగేలా అస్తిత్వ విభజన బీజాలను వెదజల్లుతున్నారు. ప్రాంతాలూ, మతాలూ, భాషలకు అతీతంగా సాగిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని కొందరు మితవాదులకు ఆపాదించజూస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల దేశ సమైక్యత, మత సామరస్యం ప్రమాదంలో పడ్డాయి. సత్యాగ్రహం, సహాయ నిరాకణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో అభేద్యమైన పాత్ర పోషించి స్వాతంత్ర్య సాధనలో కీలకంగా నిలిచిన కార్మికవర్గానికి వారసులుగా, విచ్ఛిన్నకర శక్తుల పట్ల జాగరూకులై ఉండటం మన కర్తవ్యం.

స్వేచ్ఛ భారత్ ఏమి సాధించింది

ఈ ముప్పావు శతక కాలంలో చాలానే సాధించాం. రవాణా వ్యవస్థల నుండి భారీ ప్రాజెక్టుల నిర్మాణం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విద్యాలయాలు, వైద్య పరిశోధనలకు భారతదేశం నెలవై ఉన్నది. స్వాతంత్రం పొందిన సందర్భంలో కేవలం 14 శాతానికి పరిమితమైన అక్షరాస్యత నేడు 70శాతానికి చేరింది. రూ.2 లక్షల 70 వేలుగా నమోదైన దేశ స్థూల జాతీయోత్పత్తి నేడు 2.7 ట్రిలియన్ డాలర్లకు చేరింది(210 లక్షల కోట్ల రూపాయలు). అంతరిక్ష పరిశోధనల్లో దాదాపు స్వయం సమృద్ధి సాధించుకున్నాం. త్రివిధ దళాలతో సహా పరిపాలనా సంబదిత అధికారెలుప్పుడూ ప్రభుత్వ గీత దాటలేదు. ఇది అభినందనీయం. ఆంగ్లేయుల ఆధీనంలో ఉంటే ఇవన్నీ సాధించగలిగే వాళ్ళమో కాదో చెప్పలేం. కానీ కేంబ్రిడ్జి యూనివర్సిటీ చరిత్రకారుల ప్రకారం 1700 సంవత్సరం వరకు ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో భారత్ 22.6శాతం కలిగి ఉన్నది. ఆనాటికి ఐరోపా మొత్తం 23.3శాతాన్ని మాత్రమే కలిగి ఉంది. ఆంగ్లేయులు భారత్‌ను విడిచి వెళ్లిన తర్వాత, 1952లో ప్రపంచ జీడీపీలో భారత్ 3.8శాతానికి పరిమితమైంది. ఇప్పుడది 3.09శాతం మాత్రమే. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు నివేదికలోని వాస్తవాలు. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి 80శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతీయోత్పత్తిలో 50శాతం వాటాను కలిగి ఉంది. ఇప్పుడు 60శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతి ఉత్పత్తిలో కేవలం 17 శాతానికే మాత్రమే పరిమితమైంది. 76 సంవత్సరాల స్వపరిపాలనను ఇది వెక్కిరించడం లేదా? ప్రత్యామ్నాయనికి బదులు గత్యంతరం లేని ఉపాధిగా వ్యవసాయం మారింది.

నామమాత్రం అవుతున్న ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఊపిరి పోస్తే పార్లమెంటు దానిని నిరాఘ్వాటంగా కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. ఎన్నికలలో ఓటమిని అంగీకరిస్తూ అధికార మార్పిడికి అందరూ సహకరిస్తుండటం ఇప్పటికైతే మనం సాధించిన ఘనతే. రిసార్టు రాజకీయాల నేపథ్యం దీనిపై అనుమానాలు రేకెతిస్తున్నది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణకు మాత్రమే పరిమితమైపోయింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వ ఏర్పాట్లలో ప్రజాస్వామ్య విధానాలు పాటించబడటం లేదు. మెజారిటీ ప్రజల ఓట్లు పొందిన రాజకీయ సమీకరణాలు గద్దెనెక్కి పరిపాలన చేస్తాయన్న నమ్మకం లేదు. ఎవరైనా ఎప్పుడైనా డబ్బులకు అమ్ముడుపోయి మెజారిటీ ప్రభుత్వాలు మైనారిటీగా, మైనారిటీ ప్రభుత్వాలు మెజారిటీగా మారుతున్న అసహజ పరిస్థితులు నేడు నెలకొన్నాయి. యదేచ్ఛగా పార్టీ ఫిరాయింపులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి.

ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా వ్యవహరించాల్సిన శాసన నిర్మాణం, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థ, మీడియా అన్యాక్రాంతమైపోతున్నవి. శాసన నిర్మాణాలలో సలహాలకు, మార్పు చేర్పులకు తావు లేకుండా ఏకపక్షంగా సాగుతున్నది. రైతు చట్టాలు, విద్యుత్ సవరణల బిల్లు, కార్మిక చట్టాల సవరణ, ఢిల్లీ బిల్లు వంటివన్నీ కొన్ని ఉదాహరణలు. కార్యనిర్వహణ న్యాయవ్యవస్థలు కనీసం శాసనాలను తూచా తప్పకుండా పాటించడం వదిలిపెట్టి ఆ సమయంలోని పాలకులకు ఏజెంట్లుగా వ్యవహరించే స్థితికి పడిపోయాయి. రాజ్యాంగ నిర్దేశాల కన్నా రాజుల ఆజ్ఞలకే ప్రాధాన్యమిస్తున్నాయి. నాలుగవ స్తంభమైన మీడియా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించేలా ప్రజలను మేల్కొల్ప వలసిన బాధ్యతను వదిలి ప్రభుత్వానికి వందిమాగదుల్లా వంత పాడుతూ వ్యవహరిస్తున్నది. మీడియాలోని మెజారిటీ భాగం ఇలా వ్యవహరించడం వలన కాస్తో కూస్తో ప్రశ్నించిన వారందరినీ నిర్దాక్షిణ్యంగా జైలు పాలు చేస్తున్న సంఘటనలు ఉన్నవి. మణిపూర్ ఘటనలు బయటకు రాకుండా ప్రభుత్వాలు తొక్కిపెట్టేందుకు ప్రయత్నించినా సోషల్ మీడియా ప్రభావంతో బయటకు వచ్చింది. అయినా ఆ ఘటన గురించి మాట్లాడేందుకు ప్రధాని మోడీ మాట్లాడకపోవడం బాధాకరం. ప్రధాని మోడీ మాట్లాడలేదు అని చెప్పేందుకు కూడా మెజారిటీ మీడియా సాహసం చేయలేదు. గత తొమ్మిదేండ్లకాలంలో చేయని నేరాలకు జైలు పాలై నా పత్రికా ప్రతినిధులు 22 మంది. ప్రభుత్వ తీరును, వైఫల్యాలనూ ప్రజలకు వివరించగలరన్న మేధావి వర్గాన్ని జైల్లో నిర్బంధించి కనీసం వాదించుకునే అవకాశం లేకుండా చేస్తున్న ఫాసిస్టు ధోరణి నేడున్నది.

సర్వమత సమ భావన ప్రమాదంలో ఉన్నది

భారతదేశం సర్వమతాలకు, సంస్కృతులకు ఆచారాలకు నిలయమైనప్పటికీ 76 సంవత్సరాలుగా ఐక్యంగా ఉండగలగడం గొప్ప విషయమే కాదు విజయం కూడా. అదే సమయంలో స్వేఛాయుత రాజ్యాలుగా అవతరించిన పాకిస్థాన్ వంటి అనేక దేశాల్లో ఇంత ఐక్యత కొనసాగటం లేదు. ఇంతటి సహనాన్ని, మెజారిటీ అభిప్రాయానికి గౌరవాన్నీ ప్రదర్శిస్తున్న ప్రజలూ పార్టీలూ అభినందనీయులే. కానీ ఈ ఐక్యత శత వసంతాల స్వతంత్ర భారత్ వరకు కొనసాగగలదా? సబ్‌కా సాథ్ సబ్‌కా విశ్వాస్ గౌరవించకుండా ఇది అసాధ్యం. ఎందుకంటే ఇప్పుడు లౌకికత్వం గురించి మాట్లాడటం అంటే మెజారిటీ మతాన్ని అవమానించినట్లేనని భావించబడుతున్నది. మైనార్టీలైన ఇస్లాం, క్రైస్తవ మతాలు పరదేశీయమైనవిగా భావింపబడుతున్నవి. కేవలం భావనకే పరిమితం కాకుండా అట్టి మైనారిటీల పైన విపరీతమైన దాడులు కొనసాగుతున్నవి. హిందూ మతానికి ఈ రెండు మతాలతో వైరమున్నట్లుగా భావితరాల మెదళ్లలో విషబీజాలు వేస్తున్నారు. ఇతర మతాల ప్రస్తావన హిందూమత మనుగడకు ప్రమాదమని తప్పుడు సంకేతాలు ప్రచారంలో పెట్టబడుతున్నవి. అభ్యుదయవాదం అంటే అసాధ్యమైనదిగా భావవాదము, భక్తివాదము అంటే ఫలితాలు ఇచ్చేదిగా ప్రజాజీవనంలో చూపించ బడుతున్నది. దీనిని తిప్పి కొట్టే వారి సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుంది. దేశ విభజనకు మత సంకుచితత్వం కారణం, మరి నేడు ఆ సంకుచితత్వం పెరిగిందా తగ్గిందా? విశాల భారత్ కోరుకునే వారు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన సమయమిది.

భారత పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవడంలో తప్ప మరెందులోనూ సమానమైన వారు కారన్నది ఎంత నిజమో స్త్రీల వెనుకబాటుతనం స్వాతంత్రం సిద్ధించిన నాటి స్థాయిలోనే ఉన్నదనేది కూడా అంతే నిజం. మహిళల హక్కులను హరించడంలో మతాలన్నీ ఏకీభవిస్తున్నవి. ఆచారాలు సంప్రదాయాలు ఆధిపత్యం అనే గొలుసులతో బంధించి ధిక్కరించిన వారి భవిష్యత్తును అంతమొందించడంలో అందరూ పోటీ పడుతున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. వెనుక బడిన జాతులలో ఒకరిద్దరికి రాజ్యాంగ పదవులు ఇచ్చి, కొన్ని కమిషన్లు ఏర్పాటు చేసి అదే దళిత గిరిజనాభివృద్ధి అని ప్రకటిస్తే నిజమైన రిపబ్లిక్ ఎలా అవుతుంది. దేశ జనాభాలో ప్రతి ఏడుగురిలో ఒక ముస్లిం ఉన్నాడు. మూడు వందలకు పైగా పార్లమెంటు సభ్యులను కలిగి ఉన్న బీజేపీలో ఒక్క ముస్లిం ఎం.పి కూడా లేకపోవడం వారు సబ్కా సాథ్ లేరనడానికి సాక్ష్యం. ప్రపంచానికి కోవిడ్ టీకా ఇవ్వగలిగిన దేశంలో మెరుగైన వైద్యం, వంద శాతం అక్షరాస్యత, ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ప్రయత్నాలతో ఆర్థిక అసమానతల తొలగింపే నేటి అత్యంత ఆవశ్యకంగా కనిపిస్తున్నా, మత సామరస్యం, స్వేచ్ఛాయుత వాతావరణం అత్యంత ప్రాధాన్యత ఈ 76 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉన్నది.

నేడే జెండా పండుగ

-మొదటిపేజీ తరువాయి


ముస్తాబైన కలెక్టరేట్

తాజా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో ముగించ నుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కేంద్ర ప్రభుత్వం సూచింది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు జిల్లాల యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న వేడుకల్లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి జెండా ఆవిష్కరించనున్నారు. కామారెడ్డిజిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయపతకాన్ని ఎగురవేయనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేశారు.



స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు.
నవతెలంగాణ
8వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనునిత్యం ప్రజలను అప్రమత్తంగా
చేస్తూ, అణగారిన వర్గాల
గొంతుక వినిపిస్తూ
ముందుకు వెళ్తున్న
నవ తెలంగాణ దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు నిజామాబాద్ జిల్లా ప్రజలకు,
మిత్రులకు, శ్రేయోభిషులకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు
మరియు అనధికారులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
అభినంధనలతో...
ఎమ్. రవీంధర్
తహసిల్దార్ డొంకేశ్వర్
మండలం
తహసిల్దర్ కార్యాలయం సిబ్బంది. డొంకేశ్వర్ జిల్లా నిజామాబాద్


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు
నవతెలంగాణ
8వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవ తెలంగాణ దినపత్రిక పాఠకులకు, సిబ్బందికి,
యాజమాన్యానికి వార్షికోత్సవ మరియు
జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, అనధికారులకు, ప్రజాప్రతినిధులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
అభినందనలతో...
జి.ధన్వి, జి.జయతి


నవ తెలంగాణ దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
నవతెలంగాణ
నిజామాబాద్ జిల్లా ప్రజలకు,
రైతులకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు ,
ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు
మరియు అనధికారులకు
76వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు..
15 AUGUST
మాదరి లత దేవరాజ్
సర్పంచ్ - బ్రాహ్మణపల్లి
శ్రీమతి మానాయి సుప్రియ -ఉప సర్పంచ్
శ్రీమతి గోడ కాలె లక్ష్మి , శ్రీమతి గోడ శోభ, శ్రీ దేగాం మోహన్,
శ్రీ కొప్పు రాందాస్, శ్రీ ఉట్నూర్ గంగాధర్,
శ్రీమతి అంబెపు మాధురి, శ్రీమతి ఉట్నూర్ దివ్య, శ్రీ మాదరి ముత్తెన్న, శ్రీమతి చిట్ల లక్ష్మి


నవతెలంగాణ
8వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
15 August
నవ తెలంగాణ దినపత్రిక
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మరియు జిల్లా ప్రజలకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు మరియు
అనదికారులకు
INDEPENDENCE DAY
డా॥ ఎ.రాజశేఖర్ రావు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు (పశు వైద్యాధికారి) కమ్మర్‌పల్లి
పశు వైద్యశాల-కమ్మర్‌పల్లి, జిల్లా : నిజామాబాద్


ప్రో॥ కె.శ్రీనివాస్ రావు సెల్ నం.9491314397
శ్రీ వెంకటేశ్వర ఫుడ్ ఇండస్ట్రీస్
కారం గిర్ని
మధురమ్
చెక్క గానుక నూనెలు
వేరుశనగ, కుసుమ,
ప్రొద్దు తిరుగుడు,
కొబ్బరి నూనెలు
లభించును.
Near Chekki Camp, Turning, By-Pass Road,
BODHAN,Dist. NIZAMABAD.


నవతెలంగాణ దిన పత్రికకు
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అనునిత్యం ప్రజలను అప్రమత్తంగా
చేస్తూ, అణగారిన వర్గాల గొంతుక
వినిపిస్తూ ముందుకు వెళ్తున్న నవ తెలంగాణ దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు నిజామాబాద్ జిల్లా ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిషులకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు
మరియు అనధికారులకు...
- ప్రతిరోజూ గుడ్డు తినండి..
- రోగనిరోధక శక్తి పెంచుకోండి
- గుడ్డులో ఐరన్ విలువలు అధికం..
- ఐరన్ మేలు
నోముల అశోక్ రెడ్డి
ఎన్ఈసిసి చైర్మన్
నిజామాబాద్ మరియు ఆదిలాబాద్
ఆర్మూర్
గ్రా॥ గోవిందపేట్ మం॥ ఆర్మూర్


నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
76వ సాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ఇప్పుడు మన APEX MULTI SPECIALITY HOSPITAL నందు
అన్ని రకాల లాపరోస్కోపిక్ సర్జరీలు అధునాతనమైన పరికరాలతో అతి తక్కువ ఖర్చులో చేయబడును
24/7
డా॥ యల్. నవీన్ కుమార్
KMC Warangal
Ex. Senior Resident Gandhi Hospital
ఆర్ & బి గెస్ట్ హౌస్ ఎదురుగా, కావేరి హోటల్ ప్రక్కన,
యన్.హెచ్.7 రోడ్, కామారెడ్డి

ఐదంతస్తుల అద్భుతం

నాగన్నగారి మెట్ల బావి

- అధికారుల చొరవతో చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం
- పర్యటక కేంద్రంగా మార్చేందుకు సన్నహాలు

నవతెలంగాణ-లింగంపేట్

శతాబ్దాల క్రితం నిర్మాణం చేపట్టిన మెట్లబావికి మహార్దశ వచ్చింది. ఇప్పటికీ చెక్కుచెదరకుండా దర్శనమిస్తున్న ఈ బావి.. భూగర్భంలో ఐదంతస్తుల అద్భుతంగా నిలుస్తోంది.

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలోని ఎల్లారెడ్డి-కామారెడ్డి ప్రధాన రహదారి సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో నిర్మించిన మెట్టబావిని నాగన్నగారి బావి అని పిలుస్తారు. లింగంపేట్ మండల కేంద్రంలో పూర్వపు రాజులు తమ పరిపాలనలో తాగునీటి కోసం, భూగర్భ జలాలు పెరుగుదల కోసం, సాగునీటి కోసం మెట్ల బావులను నిర్మాణం చేపట్టారు. వాటిలో శిల్పకళ కట్టడం ఉట్టిపడుతోంది. అదేవిధంగా జక్షాన్ని నాగన్న అనే వ్యక్తి మెట్ల బాయిని నిర్మాణం ఆనాటి రాజుల కాలంలో చేపట్టారని అందుకే అక్కడి ప్రజలు నాగన్న గారి బావి అని పిలుస్తారు.

నిర్మాణం అపురూపం..

నాగన్న గారి మెట్ల బావి నిర్మాణం అపురూపంగా ఉంది. నేటికీ చెక్కుచెదరలేదు. మెట్ల బావిని 18వ శతాబ్దంలో నిర్మాణం చేపట్టినట్లు పురావస్తు శాఖ అధికారులు తెలిపారు. మెట్ల బావికి నేటికీ కళా నైపుణ్యం అపురూపంగా ఉంది. అలా నైపుణ్యతకు నిదర్శనంగా నిలిచింది. బావి అడుగు నుంచి పై భాగం వరకు నాలుగు వైపులా ఒకే రకంగా శైలితో నిర్మాణం చేపట్టారు. అద్భుతంగా నిర్మించారు. బావిలోకి నాలుగు దిక్కుల నుంచి దిగడానికి మెట్లు ఉంటాయి. బావిలోకి ప్రధాన మార్గాన్ని పడమర దిక్కున నిర్మాణం చేపట్టారు. ఉపరితలం నుంచి 20 అడుగులు అంతస్తున ఒక్కొక్క అంతస్తును నిర్మాణం చేపట్టారు. ఇలా ఐదు అంతస్తులు మెట్ల బావి 100 అడుగుల లోతు వరకు భావిని తవ్వించారు. శంకు చక్రాలు పుష్పాలు వివిధ రకాల శిల్పాలు చెక్కించారు. బావికి నలువైపులా శిల్పాలు చెక్కడంతో ఆకర్షణీయంగా చూపరులను, పర్యాటకులను ఆకట్టుకుంటుంది. మెట్ల బావికి పైభాగంలో కంకరరాళ్ల, డంగు సున్నంతో పైకప్పు నిర్మాణం చేపట్టారు. తూర్పు భాగంలో భావి నుంచి నీళ్ల తీయడానికి రాళ్లతో మూటబావి లాగా నిర్మాణం చేపట్టి పైకి వచ్చిన నీటిని పంట కాలువలకు సాగునీరు అందించేందుకు నిర్మాణం చేపట్టినట్లు చరిత్రకారులు చెప్తున్నారు. మెట్ల బావి ఏనుగుల దప్పిక తీర్చేదని, అదేవిధంగా 100 లోతు అడుగులో ఐదు అంతస్తుల నిర్మాణం సేద తీర్చుకోవడానికి అపురూపమైన గదులు రాతి కట్టడంతో నిర్మాణం చేపట్టారు. బావిలోనికి దిగడానికి ఐదు అంతస్తులు నిర్మాణం చేపట్టిన ప్రతి నిర్మాణానికి మెట్లు ఉండడంతో నేరుగా బావిలోకి దిగడానికి మెట్లు నిర్మాణం చేపట్టారు. పాపన్నపేట సంస్థాన దిశలో లింగమ్మ దేశాయి హయాంలో నిర్మాణం చేపట్టినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. రాణి తన సైన్యంతో మెట్ల బావి దగ్గరికి వచ్చి సేద తీర్చుకొని అక్కడే ఉన్న ఆలయం వద్ద దర్శనం చేసుకునే వారని పూర్వీకులు తెలిపారు. పాపన్నపేట సంస్థాని లింగమ్మ దేశాయి లింగంపేట్ కేంద్రంగా పాపన్నపేట నుంచి వచ్చి లింగంపేట్ కేంద్రంలో లింగంపేట్ కేంద్రంగా పాలన కొలసాగించేదని చరిత్రకారులు చెబుతున్నారు. మెట్ల బావుల వద్ద సైన్యం సేద తీర్చుకోవడానికి గదులు, ఏనుగులు, గుర్రాలు దప్పిక తీర్చడానికి తాగునీరు అప్పటి ప్రజలకు తాగునీరు, బావి చుట్టూ పంట పొలాలకు సాగునీరు అందించేదన్నారు.



లింగంపేట్ మండల కేంద్రంలో నాగన్నగారి మెట్లబావి


మెట్ల బావులకు మహార్దశ.. జిల్లాలో 14 బావులు గుర్తింపు..

పురావస్తు శాఖ అడుగు ముందుకు వేసి చారిత్రక కట్టడాలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పూర్వవైభవాన్ని తీసుకొస్తుంది. మెట్లబావులను గుర్తించి వాటికి మహార్దశ కల్పించేందుకు సన్నహాలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో పురావస్తు శాఖ అధికారులు 14 మెట్ల బావులను గుర్తించారు.

జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి, భిక్కనూర్, మాచారెడ్డి, దోమకొండ, నాగిరెడ్డిపేట్, లింగంపేట్‌తో పాటు వివిధ మండలాల్లో చారిత్రక కట్టడాలైన 14 మెట్ల బావులను గుర్తించారు. లింగంపేట్ మండలంలోని నాగన్నగారి మెట్ల బావితో పాటు మండలంలోని శెట్టిపల్లి గ్రామ సమీపంలో శ్రీ మల్లికార్జున ఆలయం ముందున్న మెట్ల బావిని పురవస్తు శాఖ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి గుర్తించారు.

పర్యట కేంద్రంగా ఏర్పాటుకు సన్నాలు..

నాగన్నగారి మెట్ల బావిని గత ఆరు నెలల క్రితం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. మెట్ల సాయంతో బావిలోకి దిగి మెట్ల బావి చరిత్రను పురావస్తు శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో పురవస్తు శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మెట్ల బావిని సందర్శించి, ఏ శతాబ్దంలో నిర్మాణం చేపట్టారో వివరాలను వెలికి తీశారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు జిల్లా స్థాయి అధికారులు మెట్ల బావిని సందర్శించారు. జిల్లా కలెక్టర్ బావికి పూర్వ వైభవం తీసుకురావడానికి బావి చుట్టూ ఉన్నటువంటి చెట్లను, పొదలను ఉపాధిహామీలో భాగంగా పనులు చేపట్టారు. బావిలో పూడికను తీసివేశారు. పర్యాటక కేంద్రంగా మార్చాలని ఉద్దేశంతో రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించారు. చారిత్రక కట్టడమైన మెట్ల బావికి పునర్నిర్మాణం కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునివ్వడంతో సహి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు కల్పనా రమేష్ వారి బృందం మెట్ల బావిని సందర్శించారు. పునర్నిర్మాణం చేసేందుకు వారు ముందుకు వచ్చారు. దీంతో నిత్యం పర్యాటకులు మెట్ల బావిని సందర్శిస్తున్నారు.



నాగన్నగారి బావిని పరిశీలిస్తున్న అధికారులు

మత్తు మందు మాత్రలు

బయట అమ్మొద్దు

- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

మెడికల్ షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలు అమ్మవద్దని, అలా ఎవరైనా అమ్మితే అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కామారెడ్డి జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి అన్నారు. నవతెలంగాణ పత్రిక వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. పర్మిషన్ లేకుండా మెడికల్ షాపులు నడుపవద్దని అన్నారు. మెడికల్ షాపు పెట్టుకోదలచిన వారు 120-60 యార్డ్స్‌లో ఉండాలన్నారు. అలాగే ఒక ఫ్రిజ్ కూడా తప్పనిసరి అని చెప్పారు. దానితో పాటుగా మెడికల్ సర్టిఫికేట్‌లు ఉండాలన్నారు. నిద్ర మాత్రలు కావాలని ఎవరైనా వచ్చి అడిగితే ఇవ్వకూడదని అన్నారు.



డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌లో ఉంటేనే ఇవ్వాలని సూచించారు. అలాగే అన్ వాంటెడ్ కిట్స్‌ని కూడ అమ్మవద్దని చెప్పారు. ఎప్పటికప్పుడు షాపులు తని ఖీలు నిర్వహిస్తు న్నామన్నారు. తాను వచ్చిన 6 నెలల కాలంలో 32 కేసులు ఉండగా ఒక కేసు ఫైల్ చేశామన్నారు.

కామారెడ్డి జిల్లా కార్యాలయంలో పూర్తి స్థాయిలో సిబ్బంది లేరన్నారు. తాను ఒక్కరినే ఉన్నానని, సిబ్బంది కొరత ఉందని చెప్పారు. ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్‌లను నియమించాలని సంభందిత ఉన్నత స్థాయి అధికారులను కోరారు.

రైతుల అభివృద్ధికి తోడ్పాటు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని జాడిజమాల్పూర్ సొసైటీ రైతుల అభివృద్ధికి నిరంతరం తోడ్పాటునందిస్తూ వారి ఉన్నతకి కృషి చేస్తుంది. సహకార సంఘం అధ్యక్షులు దాసరి అంతయ్య స్వయంగా రైతుబిడ్డ కావడంతో రైతుల కష్టాలు తెలుసుకొని వారికి వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉంటున్నారు. దాంతో రైతులు, గ్రామస్తులు దాసరి అంతయ్య సేవలను అభినందిస్తున్నారు.



జాడీజమాల్‌పూర్ సొసైటీ భవనం



సొసైటీ చైర్మెన్ దాసరి అంతయ్య

జాడి జమాల్పూర్ సొసైటీలో మొత్తం 526 మంది సభ్యత్వం కలిగి ఉండగా, అందులో 260 మందికి రుణాలు తీసుకున్న సభ్యత్వం కలిగి ఉన్నారు. ఈ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల విక్రయం, బియ్యం విక్రయం ద్వారా ఆదాయం సమకూరుస్తుంది. అంతేకాకుండా మార్క్‌ఫెడ్ ద్వారా ఖరీఫ్, రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు, సోయా కొనుగోలు, సన్‌ఫ్లవర్ కొనుగోలు, శనగలు కొనుగోలు చేస్తున్నారు. అలాగే మార్టిగేజ్ రుణాలు, పంట రుణాలు అందించి సంఘం ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మార్ట్ గేజ్‌లోన్ ఎకరానికి లక్ష రూపాయలు ఇస్తున్నామని, ఇప్పటివరకు 18 మందికి మార్ట్ గేజ్ రుణాలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వేసవి సీజన్లో 12,277 క్వింటళ్ల ధాన్యం, వర్షాకాలం సీజన్లో 16,384 క్వింటళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ రెండు సీజన్లకు గాను ధాన్యం కొనుగోలు ద్వారా నాలుగు లక్షల 45,352 కమీషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఎరువులు విక్రయం ద్వారా సంవత్సరానికి సుమారు 50,000 వరకు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. అలాగే సొసైటీ నిధులతో 26.5 లక్షలతో 1.5 ఎకరంన్నర భూమిని కొనుగోలు చేసినట్లు అధ్యక్షులు తెలిపారు. ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సహకారంతో సంఘ అభివృద్ధి కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం, రైతుల సౌకర్యం కోసం టాయిలెట్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. అంతేకాకుండా భవనం మరమ్మతులు చేసి, రంగులు వేశామని వివరించారు. రానున్న రోజుల్లో రైతులకు మరిన్ని సేవలు అందించి జిల్లాలోనే ఆదర్శవంతమైన సొసైటీగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని అధ్యక్షులు దాసరి అంతయ్య తెలిపారు.

c m y k

అవినీతి రహిత బోధన్‌గా తీర్చిదిద్దుతా

- సుందర బోధన్‌గా మార్చడమే లక్ష్యం
- 1980 నుంచే సామాజిక సేవ చేస్తున్నాం
- రూ.5కే ఉచిత వైద్య సేవలు త్వరలో ప్రారంభం

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గాన్ని అవినీతి రహిత బోధన్‌గా తీర్చిదిద్దడానికి తప్పనిసరిగా కృషి చేస్తానని బోధన్ పట్టణ స్థానిక కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే బోధన్ నియోజకవర్గంలోని అసెంబ్లీ స్థానానికి తప్పనిసరిగా పోటీ చేసి విజయం సాధిస్తానని తన మనసులో మాట వెల్లడించారు. బోధన్ నియోజకవర్గంలో రహదారులు ధ్వంసమైన, నిరుపేదలు సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారిని పట్టించుకోవడంలేదని అన్నారు.

రైతుల పంటలకు సాగు నీరు సక్రమంగా అందడానికి నిజాంసాగర్ కాలువలను సీసీ పనులు చేయించి సాగునీరు సక్రమంగా అందేలా కృషి చేస్తానని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు యథేచ్ఛగా అందేలా కాలువలను ఆధునీకీకరణ చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే బోధన్ పట్టణంలో ప్రధానంగా ఉన్న షర్బత్ కెనాల్ ప్రస్తుతం చెత్త చదవడంతో అస్తవ్యస్తంగా మారిందని దానిని సైతం ఆధునికరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పాండు చెరువు, చెక్కిచెరువు కబ్జాలతో నిర్వీరమైపోతుందని దానిని రక్షించడానికి కృషి చేస్తానని, వాటిని పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తనకు టికెట్ ఇచ్చి బరిలో నిలిపితే తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు స్థానికంగా ఉండే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. శిథిలమైన జిల్లా ఆసుపత్రి భవనాన్ని నూతన భవనంలో మార్చడానికి చర్యలు తీసుకోవడమే కాకుండా అధునాతన భవనం నిర్మించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తానన్నారు. అంతే కాకుండా గ్రామాలకు డబుల్ లైన్ బీటీ రోడ్డు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో హెల్త్ సెంటర్లకు ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలు అందేలా చర్యలు చేపడతానన్నారు. తన రాజకీయాలకు తాను చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో బోధన్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి అవినీతి రహితమైన బోధన్‌ను తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న శరత్‌రెడ్డి, పద్మావతి (ఫైల్)



శరత్‌రెడ్డి, పద్మావతి దంపతులు

1980 నుంచే సామాజిక సేవలు చేస్తున్నాం..

తాను చేపడుతున్న సమాజ సేవా కార్యక్రమాలు ఇప్పుడు ప్రారంభించలేదని, 1980 నుంచే సేవలు చేస్తున్నానని శరత్ రెడ్డి పేర్కొన్నారు. నిరుపేదలకు విద్య, ఉన్నత చదువుల కోసం తాము తూము శివమ్మ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ మసీదు వద్ద, రాకాసిపేట్‌లో రెండు మినరల్ వాటర్ ప్లాంట్ గత ఎనిమిది సంవత్సరాల క్రితమే తమ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేశామన్నారు. త్వరలో ఐదు రూపాయలకే వైద్య సేవలు, ఐదు రూపాయలకే మందులు అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. బోధన్ పట్టణంలో హాస్పిటల్ ఏర్పాటు చేసి అవుట్ పేషెంట్‌కు ఉచిత సేవలు అందిస్తామన్నారు. ప్రగతి కంటి ఆసుపత్రిలో భాగస్వామ్యంతో ఉచిత వైద్యం అందిస్తున్నామని తామే ఆసుపత్రికి సొంత భవనం ఏర్పాటు చేసి కంటి వైద్యం అందిస్తున్నామన్నారు. అలాగే నిరుపేద ఆడబిడ్డల పెళ్ళికి పుస్తెలు, మట్టెలు, నిత్యావసర సరుకులు అందించి ఆదుకుంటున్నామని, రోగుల సౌకర్యార్థం భోజనం అందించి ఆదుకుంటున్నామన్నారు. బోధన్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నామని, అంతేకాకుండా ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుండి తమ వంతు సేవా కార్యక్రమాలు చేపడతున్నామని అన్నారు. తన సతీమణి తూము పద్మావతి మున్సిపల్ చైర్మన్‌గా ఉండడంతో బోధన్ పట్టణంలో ఎమ్మెల్సీ కవిత, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

నాణ్యమైన నూనెలు..

- అందిస్తున్న శ్రీవెంకటేశ్వర్ ఫుడ్ ఇండస్ట్రీస్

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోనే కాకుండా సమీప ప్రాంతాల ప్రజలకు, కస్టమర్లకు నాణ్యమైన, శుద్ధమైన వంట నూనెలు, కారం వస్తువులను అందుబాటు ధరలలో అందించడమే తమ ధ్యేయమని ఆ దిశగానే గానుగ నూనెల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీవెంకటేశ్వర్ ఫుడ్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు దుర్గేష్ తెలిపారు.



శ్రీ వెంకటేశ్వర ఫుడ్ ఇండస్ట్రీస్

బోధన్ పట్టణంలోని చెక్కి క్యాంప్ బైపాస్ చౌరస్తా వద్ద గల శ్రీ వెంకటేశ్వర ఫుడ్ ఇండస్ట్రీస్, మధురమ్ చెక్క గానుగ నూనెల కేంద్రంలో వినియోగదారులకు శుద్ధమైన కుసుమ, పల్లి, సన్‌ఫ్లవర్ నూనెలను అందిస్తు న్నారు. అంతేకాకుండా పల్లి నుంచి వచ్చిన దాణాను పశువులకు ఆహారంగా విక్రయిస్తున్నారు. కుసుమ నుంచి వచ్చిన వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా రైతులకు అందిస్తున్నారు. అలాగే ఎలాంటి కల్తీ లేకుండా మిర్చీని గ్రైండింగ్ చేసి నాణ్యమైన కారాన్ని వినియోగదారులకు అందిస్తున్నారు. కారం వినియోగంలో కస్టమర్లకు కోరిక మేరకు ఉప్పు కలుపుతామని నిర్వాహకులు తెలిపారు.



ఇవీ అందుబాటు ధరలు..

వెంకటేశ్వర ఫుడ్ ఇండస్ట్రీస్, మధురమ్ చెక్క గానుగ నూనెల కేంద్రంలో నాణ్యతతో పాటు ధరలు సైతం వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. పల్లి నూనె లీటరుకూ రూ.350, సన్ ఫ్లవర్ నూనె లీటరుకు రూ.320, కుసుమ నూనె లీటరుకు రూ.320, కొబ్బరినూనె లీటరు రూ.400 చొప్పున విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు దుర్గేష్ తెలిపారు. పల్లి నుంచి వచ్చిన కల్లిపిండి కిలో రూ.40 చొప్పున పశువుల దాణా కొరకు విక్రయిస్తున్నామని, కుసుమ, సన్‌ఫ్లవర్ వ్యర్థాలు కిలో రూ.20 చొప్పున కేంద్రీయ ఎరువు కోసం విక్రయిస్తున్నట్లు తెలిపారు. సీజన్‌కు అనుకూలంగా వేసవిలో 30 లీటర్ల వరకు నూనెలు అమ్ముడవుతాయని తెలిపారు. కుసుమ నూనె కొంచెం చేదుగా ఉన్న ఆరోగ్యకరమని ఆయన పేర్కొన్నారు.

ఉప్పు కలిపిన కారం కిలో రూ.250, ఉప్పు లేని కారం కిలో రూ.300ల చొప్పున విక్రయిస్తున్నా మని తెలిపారు. ఈ ఫుడ్ ఇండస్ట్రీలో బోధన్ పరిసర ప్రాంతాల నుంచి కాకుండా, ఇతర జిల్లాల నుంచి సైతం వచ్చి గానుగ నూనెలు కొనుగోలు చేస్తున్నారని నిర్వాహకులు దుర్గేష్ తెలిపారు. నేటి కాలంలో విచ్చల విడిగా అమ్ముతున్న కల్తీ వస్తువుల వినియో గంతో అనారోగ్యం పాలు కావడం కంటే, నాణ్యమైన గానుగ నూనెలు వినియోగించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా కావాలని పలువురు వినియోగదారులు పేర్కొన్నారు.



'అపెక్స్ హాస్పిటల్' అత్యద్భుతం

- పేదలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం
- ల్యాప్రోస్కోపి ద్వారా సర్జరీ
- అత్యాధునిక పరికరాలతో సేవలు

నవతెలంగాణ-తాడ్వాయి

అత్యాధునిక పరికరాలతో గ్రామీణ నిరుపేదలకు అందుబాటులో మంచి వైద్యం అందించడానికి కామారెడ్డి పట్టణంలో అపెక్స్ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేసినట్టు డాక్టర్ నవీణ్ కుమార్ తెలిపారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆస్పత్రిలో అందుతున్న సేవలపై మాట్లాడారు. 'ల్యాప్రోస్కోపి ద్వారా ఆపరేషన్‌లు చేస్తాం. దాని ద్వారా ఖర్చులు ఆదా అవుతాయి. కుట్లు వేసే అవసరం ఉండదు. అలాంటి ఆపరేషన్‌కు ఆస్పత్రిలో వారం రోజులు ఉండాల్సి ఉంటుంది. కానీ ల్యాప్రోస్కోపి ద్వారా చేసే ఆపరేషన్‌కు కేవలం రెండు నుంచి మూడు రోజుల్లో పేషెంట్‌ని ఇంటికి పంపుతాం. తద్వారా పేషెంట్‌కి ఆస్పత్రిలో ఉండే బెడ్ చార్జీలు, ఆస్పత్రి ఖర్చులు తగ్గుతాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ల్యాప్రోస్కోపి ద్వారా గాల్‌బ్లాడర్ వంటి ఆపరేషన్‌లు చేస్తాం. మా ఆస్పత్రిలో సాధ్యమైనంత వరకు పేషెంట్ ఎలాంటి కండిషన్‌లో ఉన్నా బాగు చేస్తాం. హైదరాబాదు లాంటి సుదూర ప్రాంతాలకు వెల్లవలసిన అవసరం లేకుండా ఇక్కడే చికిత్స అందిస్తున్నాం. అత్యవసరం ఉంటేనే హైదరాబాద్‌కు రిఫర్ చేస్తున్నాం. పురుగు మందులు తాగిన వారికి, పాము కాటుకు గురైన వారికీ చికిత్స అందుబాటులో ఉంది. యాక్సిడెంట్ కేసులు కూడ మా ఆస్పత్రిలో సరైన వైద్యం అందించి పేషెంట్‌ను సురక్షితంగా ఇంటికి పంపుతాం. పేద వారికి 50 శాతం రాయితీ కూడా ఇస్తున్నాం. మా ఆస్పత్రి నుంచి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు కూడ నిర్వహిస్తున్నాం. కామారెడ్డి పరిసర ప్రాంతాలలోని ప్రజలు మా వైద్య సేవలు అందుకుని అందరూ బాగుండాలి' అని డాక్టర్ నవీన్ కుమార్ సూచించారు.



రోగులకు మెరుగైన సేవలు

- ఆదర్శంగా నిలుస్తున్న ఎడపల్లి మండల వైద్యులు

నవతెలంగాణ-ఎడపల్లి

వైద్య వృత్తి సమాజంలో చాలా పవిత్రమైంది అనే మాటను కొందరు వైద్యులు నిజంచేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినీల్‌రెడ్డి (విశాల్‌రెడ్డి), ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీ సంఖ్య రోజుకు 150 నుంచి 200 వరకు పెరిగింది. అంతకు ముందుగా ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజకుమార్ ఆ మధ్యకాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లారు.

వైద్యాధికారి రాజ్ కుమార్ గ్రామీణ ప్రాంత రోగులతో పాటు ఆసుపత్రి వచ్చే ప్రజలకు అందించిన సేవలకు గానూ ఆయన జిల్లా వైద్య అధికారి సుదర్శనం చేతులు మీదుగా ఉత్తమ వైద్య అధికారిగా ప్రశంస పత్రాన్ని గత సంవత్సరం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022 సంవత్సరాల కాలంలో కంటి వెలుగు పథకాన్ని అమలు చేసిన విషయం ప్రజలకు తెలిసిందే. ఇందులో మండలంలో 17 గ్రామపంచాయతీలు ఉండగా కంటి వెలుగు వైద్యులకు ఎడపల్లి కంటి వెలుగు ఇన్చార్జి వైద్యాధికారిగా రాజ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇది ఇలా ఉండగా కంటి వెలుగు ఇన్చార్జి వైద్యాధికారి రాజకుమార్ ఎడపల్లి మండలంలోని 17 గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారి బాల బాలికలు తీసుకోవలసిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నారు. ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి అక్కడ ఏఎన్ఎంలను అప్రమత్తం చేస్తున్నారు. ఎడపల్లి మండలంలో కంటి వెలుగు పథకం విజయవంతమైనందుకు డాక్టర్స్ డే (వైద్యుల దినోత్సవం) సందర్భంగా ఎడపల్లి ఎంపీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజ్ కుమార్‌తో పాటు ఆసుపత్రి పాలనాధికారి రాములును శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.




వైద్యులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

c m y k

గమ్యం చేరేందుకు..

(14, ఆగస్టు 1947 అర్ధరాత్రి అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసం)



'చాలా సంవత్సరాల క్రితం గమ్యం చేరడానకి ఒక ప్రయత్నం జరిగింది. ఇప్పుడు ఆ ప్రతిజ్ఞను గణనీయంగా పూర్తిచేసే సమయం వచ్చింది. అర్ధరాత్రి సమయంలో, ప్రపంచం నిద్రపోతున్నప్పుడు, భారతదేశం కొత్త జీవితంలోకి, స్వేచ్ఛలోకి మేల్కొంటోంది. ఈ రోజు మనం కష్టాల కాలాన్ని ముగించాం. దీంతో భారతదేశం మళ్లీ తనను తాను కనుగొంటుంది. ఈ రోజు మన దేశం జరుపుకునే విజయం ఒక అడుగు మాత్రమే. ఎదురుచూసే గొప్ప విజయాల గమ్యంలో ఇది మనకు ఒక అవకాశం. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, భవిష్యత్తు సవాళ్ళను స్వీకరించడానికి మనం తగినంత ధైర్యంగా, అవగాహనతో ఉన్నామా?

స్వేచ్ఛ, అధికారంతో బాధ్యత కూడా వస్తుంది. భారతదేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సార్వభౌమాధికార సంస్థ అయిన ఈ అసెంబ్లీపై ఆ బాధ్యత ఉంది. స్వాతంత్ర్యం రాకముందే ప్రసవ వేదనలన్నింటినీ భరించాం. ఆ దుఃఖాన్ని తలచుకుంటే గుండె బరువెక్కుతుంది. ఆ కష్టాల్లో కొన్ని ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ గతం ముగిసింది. భవిష్యత్తు మనముందు సిద్ధంగా ఉంది. ఆ భవిష్యత్తు సౌలభ్యం లేదా విశ్రాంతికి సంబంధించినది కాదు, ఎడతెగని కృషితో కూడినది. అలా చేయగలిగినప్పుడు మాత్రమే మనం తరచుగా తీసుకున్న ప్రతిజ్ఞలను, తీసుకోబోయే ప్రతిజ్ఞలను నెరవేర్చగలం. భారత దేశానికి సేవ అంటే, కష్టాలు అనుభవిస్తున్న లక్షలాది మంది ప్రజల సేవ. దీని అర్థం పేదరికం, అజ్ఞానాన్ని రూపుమాపటం. వ్యాధులను, అసమానతలను అంతం చేయడం.

మన తరంలోని గొప్ప వ్యక్తుల ఆశయం భారత ప్రజల కన్నీటిని తుడవడం. ఆ లక్ష్యం మనకు పెద్దదే కావచ్చు, కానీ కన్నీళ్లు, బాధలు ఉన్నంత కాలం మన పని ఆగదు. మన కలలకు వాస్తవికతను అందించడానికి మనం శ్రమించాలి. ఆ కలలు భారతదేశం కోసం మాత్రమే కాదు, ప్రపంచం కోసం కూడా. ఎందుకంటే అన్ని దేశాలు, ప్రజలు ఈ రోజు చాలా దగ్గరగా ముడిపడి ఉన్నారు. వారిలో ఎవరూ విడిగా జీవించలేరు. శాంతి, స్వేచ్ఛ, శ్రేయస్సు ఇవన్నీ విభజించలేనివి. ప్రపంచం శకలాలుగా విభజించబడితే అది ముప్పే అని భావించాలి.

భారతదేశ ప్రజల ప్రతినిధులుగా ఉన్న మాతో, ఈ గొప్ప ప్రయత్నంలో విశ్వాసంతో చేతులు కలపాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఎట్టకేలకు నిర్ణీత రోజు రానే వచ్చింది. సుదీర్ఘ నిద్ర, పోరాటం తర్వాత, భారతదేశం మేల్కొని, కీలకమైనదిగా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా మళ్లీ నిలబడిన రోజు. గతం తాలూకు జ్ఞాపకాలు ఇప్పటికీ ఏదో ఒక కొలమానంలో మనకు అంటిపెట్టుకుని ఉంటాయి. అయితే మన ప్రతిజ్ఞలను నెరవేర్చడానికి ముందు మనం చాలా చేయాల్సి ఉంటుంది.

ఈ క్షణం భారతదేశంలోని మనకు, మొత్తం ఆసియాకు, ప్రపంచానికి మధుర క్షణం. ఒక కొత్త నక్షత్రం ఉదయించింది. తూర్పున స్వేచ్ఛ, ఒక కొత్త ఆశ ఉనికిలోకి వచ్చింది. దీర్ఘకాలంగా కోరుకుంటున్న స్వేచ్ఛ సాకారమవుతున్న క్షణం. ఈ నక్షత్రం ఎప్పటికీ అస్తమించరాదు, ఆ ఆశలు ఎప్పుడూ వమ్ము కాకూడదు! మేఘాలు మమ్మల్ని చుట్టుముట్టినప్పటికీ, మనలో చాలా మంది ప్రజలు దుఃఖంతో, కష్టమైన సమస్యలు చుట్టుముట్టి బాధలు పడుతున్నప్పటికీ, ఈ స్వాతంత్ర్యానికి మేము సంతోషిస్తున్నాం. కానీ స్వేచ్ఛ బాధ్యతలనూ భారాలనూ తెస్తుంది కాబట్టి... మనం వాటిని స్వతంత్రతా భావమున్న, క్రమశిక్షణ గల వ్యక్తుల స్ఫూర్తితో నిర్వర్తించాలి.

ఈ రోజున మన మొదటి ఆలోచనలు ఈ స్వేచ్ఛ యొక్క రూపశిల్పి, మన జాతిపిత వైపు వెళ్తాయి. భారతదేశ గత స్ఫూర్తిని మూర్తీభవిస్తూ, స్వాతంత్ర్య జ్యోతిని పట్టుకుని, మన చుట్టూ ఉన్న చీకటిని వారు పారద్రోలి, వెలుగుని ప్రసరించారు. మనమే కాదు భవిష్యత్ తరాలు కూడా వారి సందేశాన్ని గుర్తుంచుకుంటాయి. ఈ దేశపు గొప్ప పుత్రుని అద్భుతమైన విశ్వాసం, బలం, ధైర్యం, వినయాన్ని తమ హృదయాలలో ముద్ర వేసుకుంటాయి.

ఈ స్వాతంత్ర్య సంబరాలలో ప్రస్తుతం సంతోషంగా పాలుపంచు కోలేని, రాజకీయ హద్దుల వల్ల మనతో దూరంగా ఉన్న మన సోదర సోదరీమణుల గురించి కూడా మనం ఆలోచించాలి. వారు మనవారు, మంచి, చెడులలో మనతోనే ఉండిపోతారు. వారి మంచి చెడులలో మనం ఎప్పటికీ భాగస్వాములమే. భవిష్యత్తు మనల్ని పిలుస్తోంది. మనం ఎక్కడికి వెళ్తాం? మన ప్రయత్నం ఏమిటి? భారతదేశంలోని సామాన్యులకు, రైతులకు, కార్మికులకు స్వేచ్ఛ, అవకాశాలను కల్పించడం, పేదరికం, అజ్ఞానం, వ్యాధులను అంతం చేయడం, సంపన్న, ప్రజాస్వామ్య ప్రగతిశీల దేశాన్ని నిర్మించడం, ప్రతి పురుషుడు, స్త్రీకి న్యాయం అందించడం. చక్కని జీవితాన్ని కల్పించే సామాజిక, ఆర్థిక, రాజకీయ సంస్థలను సృష్టించడం. మనం మున్ముందు చాలా కష్టపడాల్సి ఉంది. మన ప్రతిజ్ఞ నెరవేరేవరకు, దేశ ప్రజలందరికీ మనం కోరుకున్నట్లు జరిగే వరకు మనలో ఎవరికీ విశ్రాంతి లేదు.

మనం ఈ గొప్ప దేశపు పౌరులం. దేశ పురోగతి కోసం ధైర్యంతో, ఆ ఉన్నత ప్రమాణాలకి అనుగుణంగా జీవించాలి. మనమందరం ఏ మతానికి చెందినవారమైనప్పటికీ, సమాన హక్కులు, అధికారాలు, బాధ్యతలు కలిగిన భారతదేశపు పౌరులం. మనం మతతత్వాన్ని లేదా సంకుచిత మనస్తత్వాన్ని ప్రోత్సహించరాదు. ఎందుకంటే సంకుచిత స్వభావం, ఆలోచనలు కలిగిన వ్యక్తులు ఉన్న ఏ దేశమూ గొప్పది కాదు. ప్రపంచంలోని వివిధ దేశాలకు, ఆయా దేశాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. ప్రపంచంలో శాంతి, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కొనసాగడంలో వారితో సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మనకు ఎంతో ఇష్టమైన, ప్రాచీనమైన, శాశ్వతమైన, నిత్యనూతనమైన మన మాతృభూమికి గౌరవప్రదమైన వందనాలర్పిస్తున్నాం. దేశ సేవకు పునరంకితం అవుతామని తెలియచేస్తున్నాం.'

రెంజల్‌లో హర్ గర్‌కా త్రివర్ణ జెండా

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ హర్ గర్ కా త్రివర్ణ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్‌ఉద్దీన్, గ్రామ కార్యదర్శి రాజేందర్‌రావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


జెండా జెండా ఆవిష్కరిస్తున్న పలువురు

భారత రాజ్యాంగ విలువలు - కమ్యూనిస్టుల పాత్ర





స్వాతంత్ర్యానంతరం మన దేశ పాలనకు దిక్సూచిగా రూపొందించబడిన భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడుతోంది. ఆనాడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, అనేక చర్చలు, మేధోమధనం జరిపి రాజ్యాంగాన్ని రూపొందించింది.

ప్రస్తుత బీజేపీ పాలనలో మన రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదమేర్పడింది. వాస్తవానికి రాజ్యాంగ రూపకల్పన సమయంలోనే వివిధ పార్టీలు అభిప్రాయాలు చెప్పే సందర్భంలో ఆనాటి జనసంఘ్, ఆర్ఎస్ఎస్‌లు 'కొత్తగా రాజ్యాంగ రచన అవసరం లేదనీ, మనుధర్మశాస్త్రాన్నే మన రాజ్యాంగంగా ప్రకటించాలని' చెప్పిన విషయాన్ని మనం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. ఆనాటి నుండి కూడా ఆ పార్టీ రాజ్యాంగంలో ఉన్న మౌలిక విలువలను, దాని లౌకిక స్వభావాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నది. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేండ్ల కాలంలో, ముఖ్యంగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగంపై దాడి తీవ్రమైంది. రాజ్యాంగానికి విరుద్ధంగా పార్లమెంట్‌లో నిర్ణయాలు జరుగుతున్నాయి. వాటిని సవాల్ చేస్తే కోర్టులు విచారించే పరిస్థితి లేదు. రాజ్యాంగ స్వతంత్ర సంస్థలైన రిజర్వ్‌బ్యాంక్, కాగ్, ఈడీ, సీబీఐ తదితర సంస్థలన్నీ రాజకీయ వత్తిడిలకులోనై పాలకులకు జీహుజూర్ అనే పరిస్థితిలు దాపురించాయి. మన రాజ్యాంగం బూర్జువా-భూస్వామ్య పాలనకు అనువైన రాజ్యాంగమే. అందులో సందేహంలేదు. రాజ్యాంగ లక్ష్యంగా ఉన్న సోషలిస్టు సమాజాన్ని ఆవిష్కరించాలంటే ఈ రాజ్యాంగం స్థానంలో మరింత పురోగామి భావాలతో నూతన రాజ్యాంగాన్ని అభివృద్ధి పర్చుకోవల్సి ఉంటుంది. కానీ ఇప్పుడున్న రాజ్యాంగమే ప్రమాదంలో పడుతున్న సందర్భం ఇది. ప్రస్తుతం అమలులో ఉన్న కనీస బూర్జువా ప్రజాస్వామ్య విలువలు కూడా నాశనమైతే మన ప్రజలు మరింత దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందువల్ల ప్రస్తుత రాజ్యాంగాన్ని, దాని మౌలిక విలువలను కాపాడుకోవాల్సిన దేశభక్తియుత కర్తవ్యం మనందరిపైన ఉంది.

రాజ్యాంగ మౌలిక విలువలు

మన దేశ ఆధునికతకు పునాదిగా మన రాజ్యాంగం ఉంది. అనేక అభ్యుదయ, పురోగామి లక్ష్యాలు, విధులు, భాధ్యతలు అందులో చెప్పబడ్డాయి. మొత్తం రాజ్యాంగ ముఖ్యమైన సారాంశంగా నాలుగు అంశాలు మనం చెప్పవచ్చు. 1. లౌకిక ప్రజాసామ్యం 2. ఆర్థిక సార్వభౌమత్వం 3. సామాజిక న్యాయం 4. ఫెడరల్ వ్యవస్థ (రాష్ట్రాల హక్కులు). ఈ నాలుగింటిపైనా ప్రస్తుతం ప్రమాదకర దాడి సాగుతోంది.

1. లౌకిక ప్రజాస్వామ్యం : లౌకికత్వం అంటే అన్ని మతాలను సమానంగా చూడటం అని కాదు. మతాలను, మత సంప్రదాయాలను అనుసరించటానికి వ్యక్తులకు స్వేచ్ఛ యిస్తూనే రాజకీయాలు, ప్రభుత్వపాలన, విద్యాభోధన ఈ మూడు అంశాలను మతాలకతీతంగా నిర్వహించటం నిజమైన లౌకిక విధానం. ఎందుకంటే మన 140కోట్ల మంది ప్రజల్లో అనేక మతాలు ఉన్నాయి. ప్రజలందరికీ సంభందించిన ప్రభుత్వ పాలనగానీ, రాజకీయపార్టీ విధానాలుగానీ, విధ్యా విధానంగానీ ఒక మతానికి ప్రాధాన్యత ఇవ్వటం ప్రారంభిస్తే మిగతా ప్రజలు ఈ దేశాన్ని తమదిగా భావించలేరు. ఇప్పటికే ప్రజాస్వామ్యంలో కీలకమైన వాక్సభాపత్రికా స్వాతంత్ర్యాలు మృగ్యమవుతున్నాయి. పేస్‌బుక్, ట్విటర్‌లో పోస్టులు పెట్టినా రాజద్రోహంగా కేసులు వస్తున్నాయి. ప్రభుత్వాన్ని 'అసమర్థ ప్రభుత్వం' అని విమర్శించటం కూడా నేరమని నిర్ధారించిన మన కేంద్ర ప్రభుత్వం ఇంకా రాజ్యాంగ విలువైన ప్రజాదస్వామ్యాన్ని పాటిస్తున్నదని ఎవరైనా భావించగలరా? ఆ విధంగా దేశ ఐక్యత, సమైక్యతలకు ప్రమాదం పెరుగుతోందని, ప్రజాస్వామ్యం ఉరికంభానికి ఎక్కించబడుతోందని మనం గమనించాలి.

2. ఆర్థిక సార్వభౌమత్వం : మన దేశంలోని ప్రజల అవసరాలన్నింటిలో... ఆహారం, బట్టలు, మందులు, ఇతర అనేక పారిశ్రామిక ఉత్పత్తులు, వస్తు, సేవలలో ఏ విదేశస్తులపైనా ఆధారపడకుండా మనమే స్వయం సమృద్ధి సాధించటం ఆర్థిక సార్వభౌమత్వం. అలాగే ప్రతి వ్యక్తి, కుటుంబమూ ఆ విధంగా ఎదగటం సోషలిస్టు విధానం. ఈ లక్ష్యాలు సాధించటానికి సాతంత్ర్యానంతరం కొంత కృషి జరిగి ఫలితాలు సాధించాము. కానీ 1990 నుండి సరళీకరణ విధానాలతో ఈ క్రమానికి గండి పడింది. జాతి సంపదలన్నీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానం పైచేయి సాధించింది. బీజేపీ పాలనలో ఇది మరింత పరాకాష్టకు చేరింది. ఇప్పుడు ముఖ్యమైన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, రైళ్లు, విమానాలు, గనులు, అడవులు, భూమి, స్టీల్‌ప్యాక్టరీలు, భీమా సంస్థలతో సహా కార్పొరేట్ల వశం అవుతున్న తీరు మనం చూస్తున్నాం. అదికూడా తమకిష్టమైన పెట్టుబడుదారుల (క్రోనీలు – అదాని, అంబానీలు)కే మొత్తం జ్యేష్ట వాటాను కట్టబెట్టే వికృత రూపం మన ముందున్నది. ఇక ఇప్పటి వరకూ కాస్త స్వతంత్రంగా బతుకీడుస్తున్న వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు తీసుకు వచ్చిన వ్యవసాయ చట్టాల గురించి ఇంకా మనం మర్చిపోలేదు కదా. ఆ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది.

3. సామాజిక న్యాయం : బీజేపీ పాలనలో తీవ్ర అన్యాయాలకు గురైన అంశాలలో 'సామాజిక న్యాయం' ఒకటి. ఈ కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయి. దళితులు, మైనారిటీలపై దాడులు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి. ఆహార అలవాట్లు, వస్త్రదారణ, యుక్తవయసులోని యువతీయువకుల హక్కులు నేరాలుగా మారిపోయాయి. భూమి, వేతనాలు, ఆత్మగౌరవం లాంటివి అంటరాని పదాలుగా మారిపోయాయి. ప్రయివేటు గుండాల దాడులు, ఖాప్ పంచాయతీలు, గ్రామీణ భూస్వామ్య రాజ్యాలు యదేచ్ఛగా వర్ధిల్లుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ చట్టాలు అమలు లేదు. నిధుల కేటాయింపు నామమాత్రమైంది.

4. ఫెడరల్ వ్యవస్థ :

రాజ్యాంగంలో దేశ వైశాల్యమూ, వైవిధ్యతను దృష్టిలో ఉంచుకుని, పాలన అనేది కేంద్రంతో పాటు రాష్ట్రాల ప్రాధాన్యతతో ఉండాలని చెప్పబడింది. ఇందుకోసం ఏ అంశాలు కేంద్రం అదీనం ఉండాలి, ఏ అంశాలు రాష్ట్రం అదీనంలో ఉండాలి, ఏఏ అంశాలు ఉభయులు సంప్రదించుకోవాల్సినవి అనేది స్పష్టంగా పేర్కొనబడింది. కానీ ఈ 76 సంవత్సరాల కాలంలో రాష్ట్రాల హక్కులు, అధికారాలన్నీ క్రమేణా కుదించబడుతుండగా, నేటి బీజేపీ పాలనలో రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా, పార్లమెంటులో చర్చే లేకుండా చట్టాలను మార్చేసింది.

సంపూర్ణ స్వాత్రంత్యం : మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొదట డిమాండ్ చేసింది కమ్యూనిస్టులే. స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ చాలా కాలం వరకు భారతీయులకు ముఖ్యంగా పెట్టుబడిదారులకు కొన్ని హక్కులు, అవకాశాలు కల్పించాలని కోరారు తప్ప బ్రిటిష్ పాలనను వ్యతిరేకించలేదు. 1920లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 21లో జరిగిన గయ కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వరాజ్యం కావాలనే తీర్మానం ప్రవేశపెట్టింది. కానీ కాంగ్రెస్ దానిని తిరస్కరించింది. ఆ తరువాత వరుసగా జరిగిన కాంగ్రెస్ మహాసభలలో కమ్యూనిస్టులు ఈ అంశంపై పోరాడుతూనే వచ్చారు. చివరకు 1937లో జరిగిన లాహెూర్ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయక తప్పలేదు.

లౌకిక ప్రజాస్వామ్యం : 1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ ఊచకోత తరువాత బ్రిటిష్ పాలకులు విభజించి పాలించాలనే కుతంత్రాన్ని పాటిస్తూ దేశంలో పెద్దయెత్తున మత కలహాలను రెచ్చగొట్టారు. ఆ తరువాత దేశం భారత్, పాకిస్థాన్‌లుగా విడిపోవటానికి కూడా బ్రిటిష్‌వారి ఈ కుట్రలే కారణం. సువిశాల భారత దేశంలో అనేక మతాలు కలిసి ఉండాల్సిన నేపథ్యంలో లౌకిక విధానమే ప్రభుత్వ విధానంగా ఉండాలని కమ్యూనిస్టులు ఆనాటి నుండీ పోరాడుతూ వచ్చారు. ఆ విధంగా లౌకిక ప్రజాస్వామ్యం అనేది ఒక ముఖ్యమైన విలువగా రాజ్యాంగంలో చేరింది.

ఆర్థిక సార్వభౌమత్వం: వెనకబడిన భారత ఆర్ధిక వ్యవస్థను స్వయం సమృద్ధిగా అభివృద్ధి పర్చాలంటే పెట్టుబడిదారీ ఆదిపత్యం కాకుండా ప్రభుత్వ రంగం పాత్ర ప్రధానంగా ఉండాలనే వాదనను ఆనాడు కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. వాస్తవానికి భారత పెట్టుబడిదారులు కూడా వారి ప్రయోజనాలకోసం ఈ విధానాన్నే సమర్థించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో భారీ పరిశ్రమలు నెలకొల్పటానికి, రైల్వేలు, విద్యుత్తు, స్టీల్ వగైరా రంగాలలో పెట్టుబడులు పెట్టేంత ఆర్థిక శక్తి ఆనాటి పెట్టుబడిదారులకు లేకపోయింది. అందువల్ల ప్రభుత్వం రంగాన్ని అభివృద్ధి పర్చాలని వారూ కోరుకున్నారు. ఆ తరువాత కాలంలో తమ చేతుల్లో భారీగా పెట్టుబడి పోగుబడ్డాక ఆ ప్రభుత్వ రంగాన్ని కాజేయటానికి తెగబడ్డారు.

సామాజిక న్యాయం : స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించింది పెట్టుబడిదారీ వర్గమే అయినా ఆ పోరాటంలో విశాల ప్రజానీకాన్ని సమీకరించే ఎజండాను ముందుకు తెచ్చింది కమ్యూనిస్టులే. దళితులు, గిరిజనులు, మహిళల సమస్యలపై పెద్దయెత్తున పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో నడిచాయి. తెలంగాణలో భూమి, వెట్టి చాకిరీ సమస్యలపై సాగిన సాయుధ రైతాంగ పోరాటం, కేరళలో జరిగిన పున్నప్ర వాయిలార్ పోరాటం, బెంగాల్‌లో జరిగిన తెభాగా పోరాటం, మహారాష్ట్రలో జరిగిన వర్లీ ఆదివాసీ పోరాటాలు స్వాతంత్ర పోరాటంలో మహెూజ్వల ఘట్టాలు. బొంబాయి కేంద్రంగా కార్మికోద్యమం పెద్దయెత్తున రంగంలోకి వచ్చింది. సామాన్య ప్రజలందరూ సామాజిక సమస్యలపై ఉవ్వెత్తున కదిలిన ఈ పోరాటాలన్నీ కమ్యూనిస్టుల నాయకత్వంలోనే జరిగాయి.

ఫెడరల్ వ్యవస్థ : స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇప్పటి రాష్ట్రాలు లేవు. ఆనాటికి బాంబే, మద్రాస్, కలకత్తా వగైరా కేంద్రాలుగా ప్రెసిడెన్సీలు ఉండేవి. అనేక భాషలు మాట్లాడే ప్రజలందరూ వాటిల్లో కలిసే ఉండేవారు. మన తెలంగాణ ఉన్న నిజాం సంస్థానంలో తెలంగాణతోపాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలు కూడా కలిసి ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలోనే భాషాప్రయుక్త రాష్ట్రాల డిమాండ్‌ను కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. విశాలాంధ్ర, ఐక్య కేరళ, సంయుక్త మహారాష్ట్ర, బీహార్ ఉద్యమాలలో కమ్యూనిస్టులు కీలక పాత్ర వహించారు. కాంగ్రెస్‌పార్టీ చాలాకాలం దాకా ఈ డిమాండ్‌ను అంగీకరించలేదు. తరువాత అంగీకరించినా తాను అధికారంలోకి వచ్చాక పాటించలేదు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల హక్కులు, అధికారాల గురించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావన చేయబడింది. మన దేశ వైవిధ్యం రీత్యా అన్ని రాష్ట్రాలకు ఒకే అభివృద్ధి నమూనాలు సాద్యపడవు. ఆయా రాష్ట్రాల ప్రత్యేకతలను బట్టి ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి. అందువల్ల అత్యధిక అంశాలను రాష్ట్రాల పరిధిలోకి చేరుస్తూ రాజ్యాంగం రూపొందింది. కానీ కాలక్రమంలో రాష్ట్రాలను బలహీన పరుస్తూ కేంద్రంలో అధికారాలను కేంద్రీకరింపజేసే దోరణి బలపడింది. బీజేపీ పాలనలో ఈ దోరణి విపరీత స్థాయికి చేరింది.

రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే తిరగదోడుతున్న బీజేపీ ప్రయత్నాలను అడ్డుకోవటం, లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు లాంటి ముఖ్యమైన రాజ్యాంగ విలువలను కాపాడుకోవటం నేటి మన కర్తవ్యం.

యోచన

నిశ్శబ్దంతో పడే మంచుబిందువులు .. సుగంధపరిమళాలను వెదజల్లే పుష్పాలు.. వికసించడానికి దోహదపడినట్లే భారతీయసంస్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది.ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే.అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది.ఇది నిర్వివాదాంశం. బాహ్యాస్వాతంత్ర్యం మిరుమిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్త్రీలపై దాడులు హత్యలు,ఆత్మహత్యలు పెరిగిపోయాయి. స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యాశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా?

మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేం దుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది,వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది.ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది."భ్రష్టులతో"నిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని,సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

వేమూరి శ్రీనివాస్

c m y k

రైతన్నలు జర భద్రం



- వానాకాలంలో పొంచివున్న ప్రమాదం
- విష పురుగులతో ప్రాణాంతకం
- ఏటా పాముకాటుకు వందల్లో రైతుల మరణాలు
- ముందు జాగ్రత్తే మేలు

నవతెలంగాణ-గాంధారి

వానాకాలం మొదలవ్వగానే ఖాళీ స్థలాలన్ని గడ్డి పిచ్చి మొక్కలతో చిత్తడిగామారి. నీటిమడుగులు చెరువులు, కుంటల్లో నీరు చేరడంతో మట్టిలో నివాసం ఉండే పాములు బయటకు వస్తాయి. ఈ క్రమంలో పాములు ఆహారం అన్వేషణ కోసం వివిధ ప్రదేశాల్లో విష పురుగులు సంచరిస్తుంటాయి. పాములకు ముఖ్యంగా ఆహారం కప్పలు.ఎలుకలు వాటికోసం చిత్తడి ప్రదేశలో. గడ్డి వాములలో పూరిగుడిసెల్లో పశువుల పాకల్లో ఇలా ఆహారం కోసం వివిధ ప్రదేశాల్లో సంచరిస్తుంటాయి. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా.. కాటేసి ప్రాణం మీదకి తెస్తాయి. అందుకే ముఖ్యంగా రైతులు, కూలీలు, చెరువులు, కుంటలు, అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండేవారు. నివాసాల సమీపంలో పొలాలు, చెరువులు, కుంటలు, పొదలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనాఉంది. వర్షాకాలంలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పొలాల్లో చేలల్లో, చెరువులు, కుంటల ప్రాంతంలో పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఏ మాత్రం ఆజాగ్రత్తగా వున్నా పాములు కాటు వేస్తాయి. ఈ సీజన్‌లో రైతులు కూలీలు.వ్యవసాయ పనుల్లో నిమగ్నమై పాము కాటుకు గురయ్యే ప్రమాదాలు అధికంగాఉంటాయి. పాములు గుడ్లను పొదిగి పిల్లలుచేసేసమయంలో కప్పలు కూడా బయటకు వచ్చే కాలం కూడా ఇదే. కాబట్టి వేటాడేందుకు పాములు సంచరిస్తుంటాయి అటవీ ప్రాంతాలు, పొలంగట్టు, పొదల్లో ఎక్కువగా తిరుగుతుంటాయి. మన ప్రాంతంలో ఎక్కువగా తాచుపాము, కట్లపాము, రక్త పింజర, తదితర విష పూరిత పాములు ఎక్కువగా ఉంటాయి. వాటి కాటుకు గురైన బాధితులకు వెంటనే వైద్యం అందకపోతే ఒక్కోసారి ప్రాణాలు పోయే ప్రమాదముంది

ప్రథమ చికిత్స ఇలా

పాము కాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందకుండా ఉండాలి. పక్కన ఎవరైనా ఉంటే బాధితులకు ధైర్యం చెప్పేందుకు ప్రయత్నించాలి. కాటు వేసిన పై భాగంలో వెంటనే తాడు, గుడ్డతో కట్టాలి. కాటు వేసిన భాగంలో బ్లేడుతో గాయం చేసి రక్తం కారనివ్వాలి. పాము కాటుకు గురైన వ్యక్తిని నడిపిచొద్దు..పరుగు పెట్టించొద్దు. పపర్లు, నాటు మందులు, మంత్రాలు అని కాలయాపన చేయకుండా తక్షణమే దగ్గరలోని వైద్యశాలకు తీసుకెళ్లాలి.

పాము ఎప్పుడు కాటేస్తుందంటే..


పొలంగట్టు, కాల్వగట్లు, పశువుల పాకలు, గుబురు ప్రదేశాల్లో గడ్డివాముల్లో పాడుబడ్డ ఇళ్లలో వంటచెరుకు నిల్వ ఉంచిన ప్రదేశాలలో పెంటదిబ్బలో జనం ఎక్కువగా సంచరిచని ప్రదేశాల్లో పాములు ఎక్కవగా సంచరిస్తుంటాయి. ఆహారం కోసం రాత్రి సమయాల్లో బయటకు వచ్చి ఎలుకలు, బల్లులు, తొండలను పట్టుకుని తింటాయి. ఇలాంటి ప్రాణులు ఎక్కడ సంచరిస్తాయో పాములు కూడా అక్కడే తిష్ట వేస్తాయి. వేడిరక్తం ప్రవహించే జంతువులు. మనుషులు సమీపిస్తే వెంటనే గుర్తించి కాటు వేస్తాయి. సాధారణంగా పంట పొలాల్లో కాల్వలో తిరిగే పాములు చాలావరకు విషపూరితమైనవి కావు. పాములకు ప్రాణభయం ఎక్కువే. సాధ్యమైనంత వరకు తప్పించు కోవడానికి ప్రయత్నిస్తాయి. ప్రాణభయం ఏర్పడి నప్పుడు.. ఏకాంతానికి భంగం వాటిల్లినప్పుడు.. ఎవరైనా తొక్కినపుడు మాత్రమే కాటు వేస్తాయి.

తీసుకోవాలిసిన జాగ్రత్తలు

రాత్రి సమయంలో పొల్లాలో తిరిగే వాళ్లు అక్కడ నిద్రించే వారు వెంట టార్చిలైటు ఉంచుకోవాలి. ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా చేసుకోవాలి. పెట్రోల్, కిరోసిన్, వెల్లుల్లి వాసనలు పాములు భరించలేవు. పాములు ఎక్కువగా ఉండే చోట సమమానుకూలంగా వీటిని ఉపయోగించాలి. రాత్రి సమయంలో పొలం, గడ్డి వాముల్లో తిరిగే రైతులు, కూలీలు మోకాళ్ల దాకా రబ్బరు బూట్లు ధరించడం మంచిది. గడ్డిలో పనిచేవారు చేతికి రబ్బరు తొడుగులు తొడాలి. ఇళ్ల, కార్యాలయాలు, పాఠశాలల వద్ద పొదలు లేకుండా చూసుకోవాలి.

గాంధీ సినిమా ఉచిత ప్రదర్శన

- స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని
- ప్రభుత్వం ఏర్పాట్లు



నవతెలంగాణ-తాడ్వాయి(కామారెడ్డి)

విద్యార్థులలో, వారి తల్లిదండ్రులతో పాటు ప్రజలకు జాతీయ భావం పెంపొందేలా జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శనను జిల్లాలోని సినిమా హాళ్లల్లో ఉచితంగా ప్రదర్శించనున్నట్టు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. విద్యార్థులు తిలకించే విధంగా చక్కటి ప్రణాళిక రూపొందించుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండల విద్యాధికారులు, తహసీల్ధార్లు, రవాణా శాఖాధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14 నుండి 24 వరకు జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన చేపట్టనున్నట్టు తెలిపారు. గత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన మాదిరే విద్య,రెవిన్యూ, రవాణా, పొలిసు శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయవలసినదిగా సూచించారు. 14 వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు, 16 నుండి 24వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని అన్నారు. కాగా 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం, 20న ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. సినిమా హాళ్ల సీటింగ్ సామర్థ్యం మేరకు ఏ రోజు ఏ పాఠశాల విద్యార్థులను సమీప థియేటీర్లకు తీసుకెళ్ళలో ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థులను థియేటర్ ల వద్దకు తీసుకెళ్ళి సినిమా ప్రదర్శన అనంతరం వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసుకోవలసిందిగా కలెక్టర్ అధికారులకు సూచించారు. తహసీల్ధార్లు సినిమా యాజమాన్యాలతో మాట్లాడి స్క్రీనింగ్ జరిగేలా చూడాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో నిరంతర పోరాటం చేసిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే చిత్రాన్ని విద్యార్థులు వీక్షించి జాతీయ భావాన్ని చాటే విధంగా చూడాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఆర్.టి.ఓ. వాణి , ఇంచార్జి డీఈఓ ఉమారాణి, తహసీల్ధార్లు, ఎంఈఓ లు, ఎంవిఐ లు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా



నవతెలంగాణ-మోపాల్

మోపాల్ గ్రామానికి చెందిన అంగలి నవీన్ రెడ్డి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ గర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా తన యోగ శిష్యులైన చిన్నారులకు దేశభక్తి జాతీయ భావం మన దేశ ప్రాధాన్యత తెలిసేలా పిల్లలతో దేశభక్తి పెంపొందించేలా పలు విన్యాసాలను చిన్నారులతో చేయించారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షర రెడ్డి,హాస్య ,హరిని,ఆకృతి ,కన్నయ్య, లక్కి తదితరులు పాల్గొన్నారు.

జెండాను గుండెల్లో ఎగరేద్దాం..

వందల సంవత్సరాల బానిస సంకెళ్ల నుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడు రంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడురంగుల జండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం. వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం. సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్ కబంధహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఊహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం సూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

ముప్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.



నవ తెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నిజామాబాద్
జిల్లా మరియు
మండల ప్రజలకు,
రైతులకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు
మరియు అనధికారులకు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి..

మం॥ నిజామాబాద్ రూరల్, జిల్లా నిజామాబాద్.

నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అనునిత్యం ప్రజలను అప్రమత్తంగా
చేస్తూ, అణగారిన వర్గాల గొంతుక
వినిపిస్తూ ముందుకు వెళ్తున్న
నవ తెలంగాణ దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు నిజామాబాద్ జిల్లా ప్రజలకు,
మిత్రులకు,శ్రేయోభిషులకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు
మరియు అనధికారులకు...

75వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

బి. సందీప్
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
మిషన్ భగీరథ,
భీమ్‌గల్, నిజామాబాద్.

నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

మాతృ భూమి కోసం తమ ధన, మాన,
ప్రాణాలను త్యాగం చేసిన వారెందరో...
మహానుభావులు అందరికీ వందనములు...
మీ శ్రేయోభిలాషి...

Respectful Salute to Our INDIA

మం॥ ఎడపల్లి, జిల్లా నిజామాబాద్.

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

HP GAS your friendly gas

ప్రతి నిత్యం ప్రజలకు అప్రమత్తం చేస్తూ, అణగారిన వర్గాల గొంతుక వినిపిస్తూ
ముందుకు వెళ్తున్న **నవ తెలంగాణ దినపత్రిక** 8వ వార్షికోత్సవం సందర్భంగా
పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు..

వంశీ గ్యాస్ ఏజెన్సీ
ఆర్మూర్, నిజామాబాద్

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

అనునిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తూ, అణగారిన వర్గాల గొంతుక
వినిపిస్తూ ముందుకు వెళ్తున్న **నవ తెలంగాణ దినపత్రికకు**
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు నిజామాబాద్ జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు మరియు అనధికారులకు
76 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

With Best Wishes from :

మండల సమాఖ్య - ముప్కాల్

నవ తెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నిజామాబాద్
జిల్లా మరియు
మండల ప్రజలకు,
రైతులకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు
మరియు అనధికారులకు

15 August INDIA INDEPENDENCE DAY

నవతెలంగాణ 2015-2023 ANNIVERSARY CELEBRATIONS

76వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి..

మం॥ మోపాల్, జిల్లా నిజామాబాద్.

నవతెలంగాణ 2015-2023 ANNIVERSARY CELEBRATIONS

15 AUGUST

76వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అనుదినం జనస్వరం అంటూ వాస్తవాలను వెలికి తీస్తూ
ధైర్యంగా, నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ
8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా
నవతెలంగాణ పాఠకులకు,
ప్రకటనకర్తలకు, సిబ్బందికి

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా.పి రాజ్‌కుమార్
వైద్యాధికారి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది
మం॥ ఎడపల్లి, (మోస్రా), జిల్లా నిజామాబాద్.

సాధన॥ నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు విజయం॥

76వ సాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భారతీయతని బాధ్యతగా ఇచ్చింది నిన్నటి తరం
భారతీయతని బలంగా మార్చుకుంది
నేటి తరం భారతీయతని సందేశంగా
పంపుతాం మనం తరం తరం..

15 August

శ్రీ శర్వాణి విద్యానికేతన్ హైస్కూల్
(తెలంగాణ ప్రభుత్వంచే గుర్తించబడినది)

Nursery to X Class E/M

Cell No.98480 15830,9912214150 గ్రా॥ కంజర్, మం॥ మోపాల్, జి॥ నిజామాబాద్.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అనుదినం జనస్వరం అంటూ
వాస్తవాలను వెలికి తీస్తూ ధైర్యంగా,
నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ
8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా
నవతెలంగాణ పాఠకులకు,
ప్రకటనకర్తలకు, సిబ్బందికి

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మాలావత్ రాయ్‌సింగ్
2 వ డివిజన్ కార్పొరేటర్ - నిజామాబాద్

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

కార్యవర్గ సభ్యులు పేర్లు	
శ్రీమతి అనుషాబాయి గారు	ఉపాధ్యక్షులు
శ్రీ వై.హన్మంత్ గారు	డైరెక్టర్
శ్రీ బి. శ్రీనివాస రావు గారు	డైరెక్టర్
శ్రీ యన్. వెంకటేశ్వర రావు గారు	డైరెక్టర్
శ్రీమతి వై. లాలమ్మ గారు	డైరెక్టర్
శ్రీయం. జులియస్ గారు	డైరెక్టర్
శ్రీపి.మరియ కుమార్ గారు	డైరెక్టర్
శ్రీ యం. ఆరోగ్య రాజు గారు	డైరెక్టర్
శ్రీ వి. నర్సింలు గారు	డైరెక్టర్
శ్రీ పెద్ద మల్కోబోయి గారు	డైరెక్టర్

డి.శివరామకృష్ణ (పీఎసీఎస్ సీఈ ఓ) కరామత్ ఆలీ (క్లర్క్) యం. సురేష్ (అటెండర్)

నవ తెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నిజామాబాద్ జిల్లా మరియు
మండల, గ్రామ ప్రజలకు,
రైతులకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ప్రజా ప్రతి నిధులకు,
అధికారులకు
మరియు అనధికారులకు...

శ్రీ దాసరి అంతయ్య
పీఎసీఎస్, చైర్మన్
జాడి జమాల్‌పూర్.

76వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం లి...
గ్రా॥ జాడీ జమాల్‌పూర్,మం॥ సాలూర, జిల్లా నిజామాబాద్.

c m y k

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్

- తెలంగాణ వ్యాప్తంగా తండాల్లో సంబరాలు
- తొమ్మిది రోజులపాటు వేడుక
- పెళ్లి కానీ యువతులకు ప్రత్యేకం
- గిరిజనుల జీవనానికి ప్రతిబింబం

నవతెలంగాణ-లింగంపేట్

ప్రత్యేక సంచిక కోసం స్టోరీ

గిరిజన తండాల్లో తీజ్ పండుగ సందడి అంతా ఇంతా కాదు. గిరిజనుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల తండాల్లో మొదలుకొని పట్టణ ప్రాంతాల్లో సైతం గిరిజనులు నివసించే ప్రాంతాల్లో ఈ పండుగను జరుపుకుంటారు. గిరిజనులు జరుపుకునే పండుగలు తీజ్ పండుగ ప్రత్యేకమైనది. పెళ్లి కాని యువతులు మంచి భర్త దొరకాలని తీజ్ పండుగ వేడుకల్లో ఆసక్తి పాల్గొంటారు. ప్రాశ్యాత్య పోకడలతో అనాదిగా వస్తున్న ఆచారాలు వేషాధారణలు కనుమరుగవుతున్నప్పటికీ గిరిజనులు మాత్రం ప్రతి ఏటా తీజ్ పండుగను జరుపుకుంటూ వారి సంస్కృతులను కాపాడుకుంటున్నారు.

ఆషాడం మాసం చివరి వారం నుంచి శ్రావణమాసం రెండవ వారం వరకు ప్రతి తండాల్లో తీజ్ పండుగ వైభవంగా జరుపుకుంటారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ దండి మేరా మాడియాలను తొమ్మిది రోజులపాటు పెళ్ళికాని యువతులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. జీతేర్ అమ్మాయిలు వడ్తియా అబ్బాయిలకు మధ్య జరిగే తీయని అనుబంధాల వేడుకని తీజ్ పండుగ ప్రత్యేకంగా నిలుస్తుంది.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 398 గిరిజన తండాలు ఉన్నాయి. జిల్లాలో 89వేల గిరిజన జనాభా ఉంది. ముఖ్యంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి మండలం అధికంగా గిరిజనులు జీవనం కొనసాగిస్తున్నారు. లింగంపేట్, మాచారెడ్డి, రామారెడ్డి, రాజంపేట్, నాగిరెడ్డిపేట్, తాడ్వాయి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, నిజాంసాగర్, జుక్కల్, పిట్లం, మద్నూర్ ప్రాంతాల్లో గిరిజనులు అధికంగా ఉన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పెళ్లి కానీ యువతీలకు మంచి భర్తలు రావాలని ఈ వేడుకలు జరుపుకుంటారు. వర్షాకాలంలో గిరిజనులు తీజ్ ఉత్సవాలను డిజె సౌండ్లతో సాంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో సందడి చేస్తారు. పండుగ సందర్భంగా గిరిజన తండాలన్నీ కళకలలాడుతాయి. ఉన్నత విద్య చదివిన యువతులైన తీజ్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. తొమ్మిది రోజులపాటు వివిధ రకాల పేర్లతో యువతీ యువకులు పెద్దలు పిల్లలు పండుగలో ఆసక్తిగా పాల్గొంటారు.

పండుగకు బీజం పడింది ఇలా

గిరిజనులు కొన్ని సంవత్సరాల క్రితం పశువులు కాసుకుంటూ సంచార జీవనాన్ని గడిపేవారుజ ఈ క్రమంలోనే తమ ఆరాధ్యమైన సంతు సేవాలాల్ మహారాజ్ జాతి విలువలను తెలుపుతూ తాండల్లో అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించి వారి ఐక్యతను చాటుకున్నారు. దీంతో గిరిజనులు సంచార జీవితంలో భాగంగా ఎక్కడి వారు అక్కడే గుడిసెలు వేసుకొని తాండలు ఏర్పాటు చేసుకొని జనజీవనం ప్రారంభించారు. ఒకసారి అకస్మాత్తుగా కలరా వ్యాధితో గిరిజన తండాలవారు అతలాకుతలమయ్యారు. వందలాది మంది మృత్యువాత పడ్డారు. గిరిజన దేవతలకు అప్పటినుండి తీజ్ ఉత్సవాలు చేయడం ప్రారంభించారు.

పెండ్లి కానీ యువతీలకు వరం

తీజ్ పండుగ అంటేనే పెళ్లి కాని యువతులు ఇందులో ఆసక్తితో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేస్తున్న ఉద్యోగాలు చేస్తున్న తీజ్ పండుగకు గిరిజన తండాకు రావలసిందే. తీజ్ పండుగ వారి దేవతలు ---శిథిల భవాని అక్క చెల్లెల ఆరాధన తర్వాత మొదలవుతుంది. పెండ్లి కానీ యువతులు తండాకు చెందిన పెద్దమనుషుల వద్దకు ఆదివారం వెళ్లి తీజ్ పండుగ జరపాలని కోరుతారు. ఈ మేరకు అదే రోజు తండావాసులు మేరా మారాడియా పండుగ చేస్తారు. సోమవారం ఎలాంటి వేడుకలు ఉండవు. మంగళవారం గిరిజనులు శిథిల భవాని తాండ బయటకు వంటలకు వెళ్తారు. అనంతరం శ్రావణమాసం ఒక బుధవారం రోజు తండాలోని పెండ్లి కానీ యువతులు కొన్ని గోధుమ విత్తనాలను నాన పెడతారు ఆ తర్వాత వెదురు పుల్లలతో చేసిన చిన్న శిబ్బి లేదా బుట్టలో పుట్ట మట్టి కలిపి ఉంచుతారు. ప్రత్యేక కంచ ఏర్పాటు చేస్తారు. యువతులు తమ బుట్ట దానిపై పెట్టి రోజు మూడుసార్లు గోధుమలు నానబోసిన బుట్టలో నీళ్లు పోసి పాటలు పాడుతారు. ఒక్కొక్క బుట్టకు ఒక్కొక్క యువతి పేరు రాసి పెట్టుకుంటారు. ఏడు రోజులు నీరు పోసిన తర్వాత 8వ రోజు గణఘోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బొమ్మలు తయారు చేసి వాటికి పెళ్లి చేసి ఆటలాడుతారు. 9వ రోజు సేవ బాయ్ అనే పిత దేవుడికి శాఖాహారం నైవేద్యం పెడతారు. తొమ్మిది రోజులపాటు పోసిన నీళ్లతో గోధుమలు మొలకెత్తి పచ్చబడతాయి. గోధుమ నార్ని తీజ్ అంటారు. పండుగ రోజుల్లో ఉదయం జామున లేచి యువతులు యువకులు సాంప్రదాయ బద్ధంగా ముస్తాబై బుట్టలను తీసుకొని పాటలు పాడుతూ ఆటలాడుతూ నృత్యాలు చేస్తారు. కోలాటం ఆడతారు.. సందడి చేస్తారు..



తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న యువతులు, ప్రజాప్రతినిధులు



మొలకల బుట్టలతో గిరిజన యువతులు

ముగింపు వేడుకలు

తొమ్మిది రోజులపాటు తీజ్ పండుగ ఘనంగా జరుపుకుంటారు. రాజకీయ నాయకులు, విద్యావంతులు, మేధావులు, కళాకారులు, ఉద్యోగులు ఆయా పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ముగింపు వేడుకల్లో ఆసక్తితో గిరిజనులతో ఆడుతూ పాడుతూ పాల్గొంటారు.పండుగ ముగింపు ఉదయం తండాలో ప్రతి ఇంటి నుంచి బియ్యం పిండి, బెల్లం, నెయ్యి సేకరించి గోధుమ నారు ఉన్న ప్రాంతంలో కులదేవతలకు నైవేద్యం పెడతారు. తాండవాసుల సమక్షంలో హెూమ గుండాన్ని ఏర్పాటు చేసి నైవేద్యాన్ని సమర్పిస్తారు. అనంతరం మేరా మాయాడికి యాటపోతును బలిస్తారు. ఆ తర్వాత గోధుమనారును బుట్టల్లో నుంచి కొన్నింటిని తెచ్చి తాండ పెద్ద జేబులో పెట్టి తలపాగులో గుచ్చి ఆటలాడుతారు. మిగతా నారును బుట్టలో పెడతారు. మధ్యలో నానబెట్టిన శనిగలను రేగు ముళ్ళకు గుచ్చగా యువకులు శనగలను రాలగొట్టి యువతులను ఆటపట్టిస్తారు. అనంతరం డిజె సౌండ్లతో గిరిజన సాంస్కృతిక ఆటపాటలతో చిన్నలు పెద్దలు వృద్ధులు ఊరేగింపుగా బయలుదేరి సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. నేటికిని ఈ పండుగకు ఆదరణ తగ్గలేదు.

పశువులు రోగాల బారిన పడకుండా మందులను అందజేస్తున్నాం

- వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలో ఉన్న 8 గ్రామాల పశువులకు సేవలందించడం అదృష్టంగా భావిస్తున్నా అని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాజ్యలక్ష్మి అన్నారు. మూగ జీవాల భావాలను అర్థం చేసుకుని వాటికి వైద్యం అందించడం గొప్పగా భావిస్తున్నాను. మండలంలో గోజాతి పశువులు 2,416, గేదె జాతి పశువులు 5,441,గొర్రెలు 14,616,మేకలు1,555 ఉన్నాయి.వీటికి వైద్యం అందించేందుకు ఒక ఇంచార్జ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, ఒక లైవ్ స్టాక్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ ఉన్నారు. మండలంలో ఇంకా ఒక ఆఫీస్ సబార్డినేట్ పోస్టు ఖాళీగా ఉంది. ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో సౌకర్యాలు అరకొరగా ఉన్నాయి. నూతన భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది. నూతన భవనం నిర్మాణం చేపడితే ఇక్కడే పశువులకు వైద్యసేవలు అందించడానికి వీలు ఉంటుంది. వైద్య శిబిరాల్లో భాగంగా పశువులకు వ్యాధి నివారణ టీకాలు, ఫర్టిలిటి శిబిరాలు, జనరల్ వైద్య శిబిరాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నాం. ఇవే కాక పశువులు రోగాల బారిన పడకుండా మందులను అందజేస్తున్నాం. పశువులు అనారోగ్యానికి గురిఅవుతున్నాయి అని అనిపిస్తే రైతులు సిబ్బందిని గాని, తననుగాని సంప్రదిస్తే తగిన మందులు అందజేస్తాం, పశువులు మేత మేసే సమయంలో ప్రమాద వశాత్తు



కరెంట్ తీగలకు అంటుకుని చనిపోతే ఆందోళన చెందకుండా సమాచారం అందిస్తే విద్యుత్ అధికారుల సహకారంతో మేము పశువుకు పంచనామా నిర్వహించి నష్టపరిహారం అందేలా చేస్తాం.

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ఐవీ పాత్ డయాగ్నస్టిక్ సెంటర్ వైద్యులు సుమంత్ కుమార్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్యుల సూచనలు, సలహాలను పాటించాలని పట్టణానికి చెందిన ఐవీ పాత్ డయాగ్నస్టిక్ సెంటర్ వైద్యులు డాక్టర్ సుమంత్ కుమార్ సోమవారం తెలిపారు. ఉమ్మడి జిల్లా, పట్టణ ప్రజలకు, వైద్యులకు 76వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ డయాగ్నస్టిక్ సెంటర్‌లో నేటి నుంచి రెండు నెలల వరకు బాడీ చెకప్ కేవలం 999కే చేస్తామని అన్నారు. ఫ్రీ షుగర్ చెకప్ సైతం చేస్తామని తెలిపారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలోని మహాలక్ష్మి కాలనీలోని గల డయాగ్నస్టిక్ సెంటర్‌కు వచ్చి సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు.



స్వల్ప అస్వస్థతకు గురైన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-తాడ్వాయి

మంత్రి కెటిఆర్ స్వల్ప అస్వస్థతకు గురైనట్టు తెలిసింది. సోమవారం ఆయన కామారెడ్డి పర్యటనకు వచ్చారు. కామారెడ్డి పట్టణంలో పలు ప్రారంభోత్సవాలతో పాటు, ఎల్లారెడ్డి లో బహిరంగ సభకు కూడ ఏర్పాటు చేశారు. కానీ ఆయన కామారెడ్డి కి చేరుకోగానే కొంత ఆరోగ్యం నలతగా ఉన్నట్టుగా బిఆర్ఎస్ శ్రేణులకు తెలియజేసినట్లు తెలిసింది. రాగానే ప్రారంభోత్సవాల్లో పాల్గొనకుండా కొంత సమయం ఆయన గెస్ట్ హౌజ్ లో రెస్ట్ తీసుకున్నారు. అనంతరం కోలుకొని కార్యక్రమాలల్లో పాల్గొన్నారు.


వృద్ధుడితో మంత్రి కరచలనం

డిచ్‌పల్లికు డిగ్రీ కళాశాల మంజూరు

- ఉన్నత విద్యా శాఖ ఉత్తర్వులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లిలో డిగ్రీ కాలేజీ మంజూరు చేస్తూ తెలంగాణ ఉన్నత విద్యా శాఖ సోమవారం ఉత్తర్వును జారి చేసింది. ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ డిచ్ పల్లి లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారని, దానిలో భాగంగానే డిగ్రీ కళాశాలను మంజూరు చేయించినట్టు నాయకులు తెలిపారు. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కరుణ వాకిటి పేరుపై జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు మంజూరు పత్రాలు అందాయి. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇచ్చిన హామీ నేరవేర్చారని బహుశా ఈ నూతన విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం అవుతుందని బిఆర్ఎస్ నాయకులు వివరించారు.

మరోసారి ఆశీర్వదించండి

- సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తి ఎమ్మెల్యే జాజాల
- బహిరంగ సభలో మంత్రి కేటీఆర్
- ఎల్లారెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- నియోజకవర్గ అభివృద్ధికి రూ.45 కోట్లు కేటాయింపు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

రాష్ట్రంలో అత్యధిక రైతు బంధు ఇస్తున్న నియోజకవర్గం ఎల్లారెడ్డి అని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మరో 3 వేల గహ లక్ష్మీ పథకానికి మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే జాజల సురేందర్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టాణన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మరోసారి అత్యధిక మెజార్టీతో జాజాల సురేందర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో సోమవారం మంత్రి కేటీఆర్ పర్యటించారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు బ్రిడ్జి, చిల్డ్రన్ పార్క్‌ను ప్రారంభించిన అనంతరం బస్ స్టాండ్ , ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మున్సిపాలిటీ బిల్డింగ్‌కు శంకుస్థాపన చేశారు.

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినా సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. 2001 లో నేను అమెరికా లో వున్నప్పుడు స్థానిక ఎమ్మెల్యే జాజల సురేందర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తున్నారని, ఎమ్మెల్యే పదవుల కోసమో డబ్బు కోసం రాజకీయాలోకి రాలేదని తాను నమ్మిన సిద్ధాంతం కోసం వచ్చారని అన్నారు. 2001లో కేసీఆర్‌కు ఒక తమ్ముడు గా వుంటూ ఉద్యమం నడిపించారాని అప్పట్లో ఆలంపూర్ గద్వాల్ లో సభ జరిగితే కేసీఆర్ దగ్గరా డబ్బులు లేకపోతే ఎమ్మెల్యే జాజల సురేందర్ హైదరాబాద్ లోని పెట్రోల్ బంక్‌లో వందల వాహనాలను పెట్రోల్ పోయించారని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో 36 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. ఇప్పుడు 70 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఎల్లారెడ్డి అభివృద్ధికి ఎమ్మెల్యే అడిగిన వెంటనే రూ.45 కోట్ల మంజూరు చేసి ఆ పత్రాన్ని ఎమ్మెల్యేకు అందచేశారు. మరోసారి ఎమ్మెల్యే జాజల సురేందర్‌కు అవకాశం ఇవ్వాలని ఎల్లారెడ్డి నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తామని తెలిపారు.


మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్





ఎమ్మెల్యే జాజల సురేందర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిలో ఎగిరెది గులాబీ జెండా అని తన నాలుగున్నర సంవత్సర కాలంలో ఎల్లారెడ్డి పట్టణాన్ని, నియోజకవ ర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. కార్యకర్తలు అందరూ మరో 100 రోజులు కష్టపడితే 5 సంవత్సరాలు సేవ చేసుకుంటానని తెలిపారు.

రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తలసరి ఆదాయం ఎక్కువ ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, ఐటి శాఖ మంత్రి దేశ విదేశాల నుండి 3 లక్షల కు పైగా పెట్టుబడులు మన తెలంగాణ లో తెప్పించిన ఘనత కేటీఆర్‌ది అని అన్నారు. 20 వేలకు పైగా పరిశ్రమలు 16 లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత కేటీఆర్ ది అని అన్నారు. ఉమ్మడి జిల్లాల్లో మున్సిపాలిటీ అభివద్ధిలో కేటీఆర్ పాత్ర ఎంతో కీలకమైందని మొత్తం 1750 కోట్లతో అన్ని మున్సిపాలిటీల్లో అభివద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజల సురేందర్ చాలా మంచి మనస్సు ఉన్న వ్యక్తి అని రాజకీయాల్లో ఇంకా పై స్థాయి కి తీసుకపోవటానికి కేసీఆర్ మాకు బాధ్యత అప్పజెప్పారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ చైర్మన్ శోభ, మాజీ మంత్రి నెరేళ్ళ ఆంజనేయులు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, రాష్ట్ర గ్రంథలయ చైర్మన్ శ్రీధర్, బిఆరెస్ జిల్లా అధ్యక్షులు ముజీబొద్దిన్, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఎం సి చైర్మన్ కాశినారాయణ,జడ్పీటీసీ ఉష గౌడ్, ఎంపిపి మాధవి తదితరులు పాల్గొన్నారు.


సభకు హాజరైన కార్యకర్తలు, నాయకులు

నేటి నుంచి కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల సమ్మె

- జయప్రదం చేయండి : సీఐటీయూ

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న నూర్జహాన్

ఏఎన్ఎం పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి సమ్మె బాట చేపడుతున్నట్టు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 1520 ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి ఖాళీ పోస్టుల్లో కాంట్రాక్ట్ వారిని సీనియార్టీ ప్రకారంగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించామని అన్నారు. అలాగే జులై 31వ తేదీన సమ్మె నోటీసు కూడా ఇచ్చారు ఆగస్టు 15 నుండి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయం తీసుకొని నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలందరూ ఆగస్టు 15 జండా ఆవిష్కరణల అనంతరం సమ్మెలోకి వెళుతున్నట్లుగా ప్రకటించి సమ్మెను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు పుష్ప కవిత, సరోజ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

వేముల సురేందర్‌రెడ్డి స్మారక క్రీడాపోటీలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండలం లోని బషీరాబాద్ గ్రామంలో గల బషీరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మైదానంలో సోమవారం వేముల సురేందర్ రెడ్డి జ్ఞాపకార్థం క్రీడా పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి, బందెల రాజు అధ్వర్యంలో వేముల సురేందర్ రెడ్డి జ్ఞాపకార్థం యువజన సంఘాలకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు స్వాతంత్ర దినోత్సవమైన మంగళవారం జెండా ఆవిష్కరణ అనంతరం బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలోని అన్ని యువజన సంఘాలకు క్రీడ పోటీలు నిర్వహించి, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ నాయకులకు యువజన సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు వేయించాలని గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎండ్రియాల్ గ్రామానికి రోడ్డు మొత్తం గుంతల మయంగా మారింది. రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడు తుంది. ప్రమాదాలకు నిలయంగా మారు తుంది. రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభిం చాలని గతంలో నిధులు కూడ మంజూర య్యాయి. కానీ పనులు మాత్రం మొదలు కాలేవు. మంత్రి కేటిఆర్ బహిరంగ సభ నేపథ్యంలో కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డి వెళ్లే సమ యంలో గ్రామస్తులు రోడ్డుపై బైటాయిం చగా పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. కార్యక్ర మంలో వార్డు మెంబర్ రెడ్డి గారి తిరుపతి రెడ్డి, గడ్డం సాయిబాబు, గ్రామస్తులు భూపతి గౌడ్, గోపాల్ రావు, రాజేశ్వర్, సాగర్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం ఎల్లారెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లాలో పలువురు కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పట్టణంలోని తెల్లవారుజామున టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఎల్లాడి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డితో పాటు పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు హాఫిజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా పట్టణంలోని బిజెపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి కురుమ సాయిబాబా, అనిల్ నాయక్, పికే పీకే నరేష్ విద్యాసాగర్, మంగలి శంకర్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. రిలే నిరాహార దీక్ష చేస్తున్న అన్న సాగర్ ఎంపిటిసి జంగటి ఉమాదేవి గురు ప్రతాప్ లను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి సుభాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ హౌస్ అరెస్ట్ పోలీస్ స్టేషన్కు తరలించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటిది తగదాలున్న అరెస్టులతో భయపడేది లేదన్నారు.

కేటీఆర్ కాన్వాయ్ అడ్డుకునే యత్నం


కాన్వయ్‌ను అడ్డుకొని నినాదాలు చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మంత్రి కేటీఆర్ కాన్వాయ్ ను కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో అడ్డుకొని నిరసన తెలిపారు. కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అడ్డుకునే యత్నం చేయగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎల్లారెడ్డి మండల యూత్ ప్రెసిడెంట్ అజర్, గాంధారి యూత్ ప్రెసిడెంట్ కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, నగేష్, కిరణ్ తేజ, సురేష్, సంతోష్, కిరణ్ గౌడ్, రమేష్ యాదవ్, ఇతర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- ఎదురెదురుగా వచ్చి ఢీకొన్న బైక్‌లు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలం శివాపూర్ గ్రామం సమీపాన రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెల్లుట్ల గ్రామానికి చెందిన అంజయ్య (45) అనే వ్యక్తి బంధువుల ఇంట్లో దశ దిన కర్మకు వెళ్తున్న సమయంలో ఎక్కపల్లి కి చెందినా ద్వి చక్ర వాహనం ఢీకొట్టడంతో అంజయ్య ఆకడికి అక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు అమ్మాయిలు ఒక బాబు వున్నాడు. ఎక్కపల్లికి చెందిన ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో ముందుగా ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడి నుండి కామారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

పోలీస్ సేవ పతకానికి సీఐ మహేష్ ఎంపిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండలంలోని చౌట్ పల్లి గ్రామానికి చెందిన సిఐ దండిక మహేష్ ఉత్తమ పోలీస్ సేవ పతకానికి ఎంపికయ్యారు. 2009లో ఎస్ఐగా ఎంపికైన మహేష్ శిక్షణ అనంతరం 2010 నుండి 2014 వరకు ఆర్ జిఐఏ పోలీస్ స్టేషన్ శంషాబాద్ లో, 2014 నుండి 2018 వరకు కేపీహెచ్ బి పోలీస్ స్టేషన్ కూకట్ పల్లిలో, 2018 నుండి 2021 ఏప్రిల్ వరకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కొంపల్లిలో ఎస్ఐగా విధులు నిర్వర్తించారు. 2021 ఏప్రిల్ 16న సిఐగా ప్రమోషన్ రావడంతో నల్గొండలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విధుల్లో చేరారు. ప్రస్తుతం రామ చంద్రాపురం సంగారెడ్డి యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ శాఖ 2023 సంవత్సరానికి గాను ఉత్తమ పోలీస్‌గా సేవలు అందించినందుకు తెలంగాణ పోలీస్ సేవా పతాకానికి ఎంపికయ్యారు.

కామారెడ్డిలో ప్రగతి పరుగులు

- విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో అభివృద్ధి
- మంత్రి కేటీఆర్
- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణం అభివృద్ధిలో దూసుకెళ్తుందని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం కామారెడ్డి మున్సిపాలిటీలో సుమారు 28 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభోత్సవాలు చేశారు. కామారెడ్డి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామం వద్ద నిర్మించిన స్వాగత తోరణాన్ని, సెంట్రల్ లైటింగ్, రహదారి విస్తరణ, మీడియన్ పనులను మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణానికి వచ్చే వారికి ఘనంగా స్వాగతం పలికేందుకు అద్భుతంగా స్వాగత తోరణాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. సుమారు 28 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ, రోడ్డు మీడియన్, సెంట్రల్ లైటింగ్, 4 వరుసల రహదారిని అరు వరుసల రహదారిగా మార్చారని అన్నారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం ఈ రోజు ముఖ్యమంత్రి కేసీఆర్ 25 కోట్ల రూపాయలను మంజూరు చేశారని, పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మరో 20 కోట్ల రూపాయలను మున్సిపల్ నిధుల నుండి మంజూరు చేస్తునట్టు తెలిపారు. ఒకప్పుడు మున్సిపాలిటీ గా ఉన్న కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పడిందని, కామారెడ్డి జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణం అభివృద్ధిలో దూసుకెళ్తుందని రానున్న రోజుల్లో అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ శోబా, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దిన్, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ తిర్మల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లు పాల్గొన్నారు.


పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్..



కామారెడ్డి బైపాస్ వద్ద ఏర్పాటు చేసి వెలకమ్ ఆర్చ్

క్రీడా ప్రాంగణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్

తాడ్వాయి : తాడ్వాయి మండల కేంద్రంలో సోమవారం మంత్రి కేటిఆర్ క్రీడా ప్రాంగణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. యువతకు క్రికెట్, వాలిబాల్ వంటి తదితర ఆటలను ఆడుకోవడానికి ఈ క్రీడా ప్రాంగణాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఆయన వెంట సర్పంచ్ బండారి సంజీవులు,ఎంపిపి కౌడి రవి,జెడ్పిటిసి బత్తుల రమాదెవి నారాయణ,ఎఎంసి చైర్మన్ పుల్లం సాయిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కపిల్ రెడ్డి, పార్టి మండల అద్యక్షులు మద్ది మహెందర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

నవతెలంగాణ-ఆర్మూర్

బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చేందుకు నిర్విరామ కృషి చేస్తానని సామ నవీన్ తెలిపారు. తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఎన్ఆర్ఐ కతర్ ముప్కాల్ మండల అధ్యక్షునిగా సామ నవీన్‌ను రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆదేశానుసారం నియమించినట్టు బిసి నాయకులు గగ్గుపల్లి శ్యామ్ సోమవారం తెలిపారు. కార్యక్రమంలో బట్టు స్వామి ఎన్ఆర్ఐ బీసీ అధ్యక్షులు, గురాయి రాజేంధర్ ఎన్ఆర్ఐ బీసీ కతర్ అధ్యక్షులు, సల్ల ఉపేంద్ర, గంగన్న, రాకేష్, ఎంకన్న, మహేందర్, చిన్న గంగన్న, సురేందర్, గణేష్, బీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-నందిపేట్

మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ కార్యాలయాలను ఆర్మూర్ బీజేపీ నాయకుడు పైడి రాకెష్ రెడ్డి సోమవారం నందిపేట్ వివేకానంద చౌరస్తా నుంచి 70 ద్విచక్ర వాహనాలతో వెళ్లి బీజేపీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పైడి రకేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హత్య రాజకీయాలు.. కబ్జా రాజకీయాలు చేస్తున్నాడని, అక్రమ కేసులు పెట్టి భయపెడుతున్న దుర్మార్గుడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2014 ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే ఆస్తులు ఎన్ని? ఇప్పుడు ఎన్ని అని.. ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలి అని అన్నారు. ఇస్సాపల్లిలో ఎంపీ కాన్వాయ్ మీద జరిగిన దాడి అయిన, నందిపేట్‌లో మూడు నెలల క్రితం బీఆర్ఎస్ మండల నాయకుడు బహిరంగంగా కొందరిపై దాడి చేయడం ఎమ్మెల్యే పాలనకు నిదర్శనమని తెలిపారు. అక్రమాలు, అన్యాయాల్లో ఆర్మూర్ ప్రథమంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో నందిపేట్ బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాయరెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్ పాలెపు రాజు, ఆలూరు విజయ భారతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్


విద్యార్థులకు బహుమతులు అందజేత

జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారని యూత్ ఫెస్ట్ లో భాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సోమవారం నెహ్రూ యువ కేంద్ర ఆఫీసులో జిల్లాలోని 13 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9 వ మరియు 10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్, టీబి రక్తదానం మీద జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి ప్రైజ్ (1000 రూపాయలు క్యాష్ ప్రైజ్), జెడ్పిహెచ్ఎస్ తొండాకూర్‌కు చెందిన అభినయ శ్రీ, ప్రణీత్ ద్వితీయ స్థానం (750 రూపాయలు క్యాష్ ప్రైజ్) టి ఎస్ ఎం ఎస్ ఆర్మూర్ కు చెందిన వేద శ్రీ, అఫియ ఫిరదోజ్, అలాగే తృతీయ స్థానం (500క్యాష్ ప్రైజ్) జెడ్పిహెచ్ఎస్ మాక్లూర్‌కు చెందిన ఆకాంక్ష, హర్షిత గెలుచుకున్నారు. ఈ ప్రైజ్ లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం, జిల్లా యూత్ కోఆర్డినేటర్ శైలి బెల్లాల్ అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్. వేణుగోపాల్ , సూపెర్వైసోర్ మధుకర్, డీపీఎం సుధాకర్, నవీన్, స్రవంతి వివిధ పాఠశాలల విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.

శివసేన రాష్ట్ర కార్యదర్శిగా పన్నంవార్ శ్రీహరి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

శివసేన రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ఉత్తర తెలంగాణ ఇంజార్జ్‌గా పన్నంవార్ శ్రీహరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి ముఖ్య భాద్యతలను అప్పజెప్పారని అన్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచిన ఉద్ధవ్ ఠాక్రేకు, రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ బాత్రాజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణా రాష్ట్రం లో శివసేన పార్టీ బలోపేతామే లక్ష్యంగా పని చేస్తానని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని అన్నారు.

ఐటీఐ కాలేజీలో 75 మొక్కలు నాటే కార్యక్రమం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ శివారులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల్లో భాగంగా 75 మొక్కలను నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ఆవరణలో 75 మొక్కలు నాటారు. అనంతరం మేరీ దేశ్ మేరీ మట్టిలో భాగంగా సర్పంచ్ సక్కారం అశోక్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కస్తూరి విక్రమ్, బిఆర్ఎస్ నాయకులు ఆర్.పి రాజు, సక్కారం నారాయణ, అంగన్వాడీ టీచర్లు మంజుల, అరుణ, సువర్ణ, పద్మ ప్రణవ, ఆశ కార్యకర్తలు, వన సేవకులు, పాల్గొన్నారు.

రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయండి : డీటీఎఫ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రెండున్నర దశాబ్దాలుగా విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం నిరంతరం కృషి చేస్తున్న డీటీఎఫ్ రజతోత్సవ మహాసభలు అక్టోబర్ మాసంలో మహబూబ్ నగర్‌లో జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. శంతన్ ఉపాధ్యాయులను కోరారు. డీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఎదురుగాగల మహాసభల ఆహ్వాన కమిటీ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంతన్, జిల్లా అధ్యక్షులు ఎం.బాలయ్య మాట్లాడుతూ.. డీటీఎఫ్ ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తయి 25వ వసంతంలోకి అడిగిడుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న మహాసభల్లో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు, సామాజిక అంశాలపై చర్చ ఉంటుందని తెలిపారు. విద్యారంగాన్ని ప్రాధాన్యత రంగంగా గుర్తించి విద్యా రంగ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల బాధ్యులు పి. దాసు, రాందాసు, బాలరాజు, గంగనరసయ్య, షేక్ మదర్, వై.విజయ్ కుమార్, ఎల్ శ్రీధర్, విజయ్ కుమార్, రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికుడి భార్యకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడి భార్య తలారి రాణికి ఆర్థిక సాయం అందజేశారు. ఇజ్రాయిల్‌లోని ప్రవాస భారతీయులు, ఇందల్ వాయి గ్రామానికి చెందిన జక్కుల ప్రవీణ్ స్నేహితులకు చెప్పడంతో అందరు కలిసి 35వేల నగదు బాధితురాలికి సోమవారం జక్కుల ప్రవీణ్, జక్కుల భూమన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షుగర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కాలు తీసివేశారన్నారు. తమవంతుగా బాధితురాలికి ఆర్థిక సహాయం చేశారని ఎంపిటిసి మారంపల్లి సుధాకర్ వివరించారు. సహకరించిన చింతలూరు గంగారెడ్డికి జక్కుల ప్రవీణ్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు పాశం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ వెంకట్రావుకు సన్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్‌వాయి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వెంకట్రావును సోమవారం మర్యాదపూర్వకంగా ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీవో రాజ్‌కాంత్‌రావు ఇతరులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. నూతన మండలంగా ఏర్పడిన ఇందల్ వాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మోహమ్మద్ వాహిద్,సినియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

- సమ్మె నోటీసు అందజేత
- నేటినుండి నిరవధిక సమ్మె

నవతెలంగాణ-ఆర్మూర్

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని పది రోజుల నుంచి రకరకాల నిరసన, ధర్నాలు చేసిన ప్రభుత్వం కాంట్రాక్టు ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించలేదని, మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తామని సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్మూర్ ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, ఆర్డీవో సూపరింటెండెంట్ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్, ఏసిపి జగదీష్, ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాసుకు వినతి పత్రాలు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కూతాడి ఎల్లయ్య మాట్లాడుతూ కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వారి స్థానంలో కొత్త వారిని నియమించడం కోసం నోటిఫికేషన్ వేసిందని, దాన్ని తక్షణమే రద్దు చేయాలని అన్నారు. కాంట్రాక్టు ఏఎన్ఎంలను పర్మినెంట్ చెయ్యాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రమాద బీమా 10 లక్షల రూపాయల ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, కాంట్రాక్టు ఏఎన్ఎంల అధ్యక్షురాలు సప్న, సువర్ణ, రాజగంగు, రాజవ్వ, సుజాత, విజయ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్ఎంలు

నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు

నవతెలంగాణ-ఆర్మూర్



నేరాల నియంత్రణకై పకడ్బందీ చర్యలు తీసుకుంటు న్నా మని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు తెలిపారు. పట్టణ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నవ తెలంగాణతో మాట్లాడారు. నేటి యువత చదువుపై శ్రద్ధ వహించి జీవితంలో స్థిర పడేందుకు కృషి చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞానం పొందడానికి వినియోగించాలని, పిల్లలకు స్వేచ్ఛ మితిమీరి పోవడంతో కొన్ని సందర్భాల్లో అనుకోని ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, దొంగతనాల నివారణకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

క్రీడల్లో మహిళలు ముందుండాలి

- రిజిస్ట్రార్ ఎం. యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి


విద్యార్థినిని అభినందిస్తున్న రిజిస్ట్రార్

మహిళలు విద్యతోపాటు క్రీడారంగంలో ముందుండి రాష్ట్ర, దేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా నిలబెట్టాలని రిజిస్ట్రార్ ఎం. యాదగిరి సూచించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో జరిగిన రాష్ట్రస్థాయి యూత్ ఫెస్ట్ 5కె రన్‌లో గుర్రపు రోజా ద్వితీయ స్థానం సాధించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన బి.ఏ ద్వితీయ సంవత్సరానికి చెందిన గుర్రపు రోజా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా కళాశాల దాస్ నగర్, నిజామాబాద్ విద్యార్థినిని సోమవారం తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి శాలువా మెమొంటోతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ..ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా ఉన్న గుర్రపు రోజా నిరుపేద గ్రామీణ కుటుంబంలో పుట్టి గురుకుల పాఠశాల అధ్యాపకులు అందించిన చైతన్యంతో క్రీడలలో ముందుకు పోతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ రవీందర్ రెడ్డి, గురుకుల కళాశాల అధ్యాపకులు డాక్టర్" యం.సరిత, ఎన్ఎస్ఎస్ జూనియర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

రేపటి నుండి రెండో ఏఎన్ఎంల సమ్మె


వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్ఎంలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రేపటి (ఈనెల 16న) నుండి రెండో, ఈసీ ఏఎన్ఎంల సమ్మె నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర రెండవ, ఈసీ ఏఎన్ఎంల సమ్మె నోటీసులను జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఓకు సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వై.ఓమయ్య మాట్లాడుతూ.. ఈనెల 2న రాష్ట్ర కమిషనర్ వైద్యారోగ్య శాఖ, ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేటికీ స్పందన లేదన్నారు. దీంతో ఈనెల 16 నుండి సమ్మెకు వెళ తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల పట్ల కపట ప్రేమను చూపిస్తూ, సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లేదా కమిషనర్ యూనియన్ నాయకత్వాన్ని, ఏఎన్ఎంలను చర్చలకు పిలిచి వారిని రెగ్యులరైజ్ చేసి, ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసుకోవాలన్నారు. లేకుంటే ఈనెల 16 నుండి సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భాగ్యమ్మ జిల్లా కార్యదర్శి సంధ్యారాణీ, నాయకులు రమాదేవి, ఎం.రాణి, భాగ్యలక్ష్మి కళావతి, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఏ ఎన్ ఎమ్ లు తమ న్యాయమైన డిమాండ్లను తీర్చి తమను రెగ్యులర్ చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో సమ్మె నోటీసులు ఆయా శాఖల అధికారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కరోన కష్ట కాలంలో ముందుండి రోగులకు సేవలు చేస్తే దేవుళ్ళని కొలిచారని, ఇప్పుడు తమ గోడు పట్టడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తనట్లుగా ఉన్నారని, తమను రెగ్యులర్ చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో స్వరూప, జమున, శారద, రజిత, మాధవి, రాణి పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం


టీకాలు వేస్తున్న పశువైద్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బషీరాబాద్ గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సక్కరం అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశువుల యజమానులకు అవగాహన కల్పించారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం ఉంటుందని, నోటిలో నాలుకకి, చిగుళ్లకి బొబ్బలు ఏర్పడి అవి పగిలి నొప్పి వల్ల మేత వేయవన్నారు. నోటి నుండి చొంగ, నురగ కారుస్తుందని, కాలి గిట్టల మధ్య, గిట్ట పైన బొబ్బలు ఏర్పడి చితికి నొప్పి వల్ల నడువలేక పశువులు ఇబ్బంది పడతాయని తెలిపారు. గాలికుంటు వ్యాధికి చికిత్స లేనందున నివారణ మార్గాల పైన శ్రద్ధ వహించాలన్నారు. ముందు జాగ్రత్తగా వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, వ్యాధి సోకిన పశువును మంద నుండి వేరు చేసి చికిత్స చేయించాలని సూచించారు. బొబ్బల వల్ల మేత మేయని పశువులకి త్వరగా జీర్ణం అయ్యే పోషక పదార్థాలతో కూడిన ఆహారాన్ని (గంజి, అంబలి) బెల్లంతో కలిపి తాగించాలన్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువ అయితే రక్తంలోకి గ్లూకోజ్ ఇవ్వవలసి ఉంటుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాజన్న, కార్యదర్శి గంగాధర్, సక్కారం నారాయణ, భూమేశ్వర్, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, జామిల్, గోపాల మిత్ర స్వరన్, లక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

బీసీ హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం

నవతెలంగాణ-కంఠేశ్వర్


మాట్లాడుతున్న మాయావార్ రాజేశ్వర్

పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా చట్టసభల్లో అనగా అసెంబ్లీ పార్లమెంటులో 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాయావార్ రాజేశ్వర్ డిమాండ్ చేశారు. బీసీ హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలని కోరారు కేంద్ర ప్రభుత్వం మండల కమిషన్ నివేదిక ఆధారంగా ఓబీసీలకు 27శాతం విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. వచ్చే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 50 శాతం టికెట్లు, సీట్లు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రాజేశ్వర్ కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ కుల జన గణనను చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బీసీ బందును అన్ని కులాల నిరుపేదలకు అందజేయాలని కోరారు. సమావేశంలో డి రమేష్, నీలకంఠం, కే నీలం, గోవర్ధన్ చారి, రేఖ, దుర్గాప్రసాద్, భాస్కర్, లింగం, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోజుకో పథకంతో మభ్యపెడుతుండు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ కేసీఆర్ రోజుకో పథకం ప్రవేశపెట్టి ప్రజలను మభ్యపెడుతున్నా రని కేసీఆర్ టీడీపీ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ అన్నారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం సోమ వారం 28,35 డివిజన్ల పరిధిలోని జ్యోతి నగర్ ప్రాంతంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం హయాంలోనే మహిళలకు అన్ని విధాలుగా గౌరవం దక్కిందని స్థానిక మహిళలు చెప్పారన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో ప్రతి మహిళకు ఆర్థిక పరపతి కోసం మహిళా సంఘాలను ఏర్పాటు చేసి మంచి పని చేశారు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పి కేసీఆర్‌ను ప్రజలు ఇంటికి సాగనంపుతారని తెలిపారు.కార్యక్రమంలో శంకర్ ముదిరాజ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫిరోజ్, నవతె నరసయ్య, అర్సపల్లి అశోక్, హరీష్, అతీక్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జీపీలకు జాతీయ జెండాల పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మంగళవారం 15 ఆగస్ట్ ను పురస్కరించుకుని ఇందల్ వాయి మండలంలోని అన్ని గ్రామాలకు జాతీయ జెండాలను ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, తహసిల్దార్ వెంకట్రావు, ఎంపిడివో రాములు నాయక్ లు పంచాయతీ కార్యదర్శులకు ఇందల్ వాయి మండల పరిషత్ కార్యాలయం లో పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఎంపిఓ రాజ్ కాంత్ రావు, మండల రెవెన్యూ అధికారి మోహమ్మద్ వాహిద్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు విమలా బాయి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో ఫొటో గ్యాలరీ ఏర్పాటు

- ప్రారంభించిన డీఎస్‌డీవో చంద్రకళ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పార్టిషన్ హర్రర్ రిమెంబరెన్స్ డేను పురస్కరించుకుని ఎస్‌బిఐ నిజామాబాద్ మెయిన్ బ్రాంచ్‌లో సోమవారం ఫొటో గ్యాలరీని సోమవారం ప్రదర్శించారు. ఈ గ్యాలరీని సోషల్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ చంద్రకళ హాజరై ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం 52 ఫొటో ఫ్రేమ్‌లతో కూడిన ఫొటో గ్యాలరీ ప్రజల సందర్శనార్థం ప్రదర్శించినట్లు, మంగళవారం కూడా ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్ డీవో తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ బి. రవి, హెచ్ ఆర్ మేనేజర్ రాజన్న, ఎస్ బిఐ నిజామాబాద్ చీఫ్ మేనేజర్ నవీన్ దేశ్ పాండే, మేనేజర్ జి.శ్రీనివాస్, ఇతర సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.


ఫొటో గ్యాలరీని ప్రారంభిస్తున్న డీఎస్‌డీవో

ప్రజావాణికి 150 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 150 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్థానికేతరులకు అవకాశం కల్పించారు

పశుసంవర్ధక శాఖ గోపాలమిత్రల ఎంపికలో స్థానికులకు కాకుండా ఇతర జిల్లా వాసులకు అవకాశం కల్పించారని, అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామానికి చెందిన బాధితుడు బి.తరుణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలమిత్ర నియామకానికి సర్పంచ్ తీర్మానం పత్రంతో సారంగాపూర్‌లోగల డిఎల్డిఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నానని అన్నారు. మౌఖిక పరీక్ష ఉంటుందనీ కార్యాలయ సిబ్బంది తెలిపారని, పరీక్ష సమాచారాన్ని అడిగితే సమాచారం ఇవ్వలేదని అన్నారు. మౌఖిక పరీక్షకోసం అధికారులను సంప్రదిస్తే వాయిదా వేశామని, తదుపరి సమాచారం చెప్తామని పంపించి వేసారని తెలిపారు. తీరా అధికారులు, సర్పంచ్ తీర్మానం లేకపోయినా కామారెడ్డి జిల్లా దోమకొండ మండలానికి చెందిన వ్యక్తిని ఎంపిక చేశారని అన్నారు. స్థానికులకు అవకాశం కల్పించాలన్న నిబంధనను అధికారులు తుంగలో తొక్కి ఇతర జిల్లా వాసిని ఎంపిక చేయడం పై అభ్యర్థి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పశు సంవర్ధక శాఖలో అధికారుల అలసత్వం పై గోపాలమిత్ర ఎంపికపై ప్రత్యేక విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

నుడా చైర్మన్‌గా ఈగ సంజీవ్ రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్

నుడా చైర్మన్‌గా ఈగ సంజీవ్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నుడా చైర్మన్ గా నియామక జీవో కాపీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులకు పదవుల్లో పెద్దపీట వేస్తూ సముచిత గౌరవం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. 2001 నుండి ఈగ సంజీవ్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) చైర్మన్‌గా ఈగ సంజీవ్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈగ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలను అప్ప చెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయు తంగా విధులు నిర్వర్తిస్తానని అన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు

19 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

35 మందికి కౌన్సెలింగ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 19 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ తెలిపారు. పట్టుబడిన 35 మందిపై కేసు నమోదు చేసుకొని 26 మందికి సోమవారం నగరంలోని జిల్లా టిటిఐ కౌన్సిలింగ్ సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించారు.

సామాజిక సేవకునికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆజాది అమృత్ మహోత్సవం స్వాతంత్ర్య ఉత్సవాలు సందర్భంగా ఆర్మూర్ పట్టణ సామాజిక సేవకులు పట్వారీ తులసి కుమార్‌ను మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి రాజా గంగారాం పూలమాల శాలువాతో సోమవారం సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ గంగారాం మాట్లాడుతూ ఆర్మూర్, చుట్టు పక్కల గ్రామీణ పాఠశాల విద్యార్థులకు తన వంతు వ్యక్తిగత ఖర్చుతో గత 15 సంవత్సరాలుగా సేవ సేవలందిస్తున్న సందర్భంగా పట్వారి తులసి నేటి విద్యార్థులకు, యువతరానికి, ప్రజలకు ఆదర్శమని అన్నారు. ఇలాంటి గొప్ప ఆలోచనతో సేవ చేసే వ్యక్తి ఆర్మూర్వాసి కావడం గర్వకారణమని, వారి సేవలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో విద్య గోపికృష్ణ, విద్య ప్రవీణ్ పవార్, స్కాలర్స్ వేణు, విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


తులసీ పట్వారీని సన్మానిస్తున్న ఎంఈవో

అన్ని రంగాలలో ప్రతిభను చాటాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విద్యార్థులు కష్టపడి అన్ని రంగాలలో వారి ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, ఫ్లయింగ్ అధికారి దేశ్పాండే విష్ణు చైతన్య అన్నారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్లో స్కిల్ డెవలప్మెంట్ పై కార్యక్రమాన్ని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్లయింగ్ అధికారి దేశ్పాండే విష్ణు చైతన్య పాల్గొని మాట్లాడారు. దేశం కోసం పనిచేస్తామనే ఉద్దేశం ఉన్నవారికి ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్ వంటి విభాగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, విద్యార్థులు కష్టపడితే అత్యున్నత స్థానానికి చేరుకొని దేశానికి సేవలు అందించ వచ్చని తెలిపారు. జీవితంలో విజయం సాధించాలంటే కష్టపడే తత్వం, సమయపాలన వంటివి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కష్టపడితే అత్యున్నత స్థానాన్ని సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు వస్తారని, మరింతగా కష్టపడి చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి అన్ని రంగాలలో తమలో దాగి ఉన్న ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫేసర్ డాక్టర్ . కైసర్ మొహమ్మద్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫేసర్ డాక్టర్ అపర్ణ, శ్రీకాంత్, ప్రొఫేసర్ నందిని, ప్రొఫేసర్. నీలిమ, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఫ్లయింగ్ అధికారి

బీఆర్ఎస్ పార్టీలో చేరిక


పార్టీలో చేరిన మైనార్టీ నాయకులు, యువకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని గుమ్మిర్యాల్, నాగేంద్ర నగర్ గ్రామాలకు చెందిన మైనార్టీ నాయకులు, యువకులు మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ జనరంజక పాలన నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ మంజుల బాలాజీ గౌడ్, మైనార్టీలు జాకీర్, షకీల్, అన్వర్, జమాల్, మోబిన్, సలీం, మాక్బుల్, నహీద్, అజీస్, ముస్తఫా, అంజర్, రహీం, బాబుమియా, అబ్దుల్లా పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయం


ఆర్థికసాయం అందజేస్తునన తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గోర్తీశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ పాటుకూరి తిరుపతిరెడ్డి మండలకేంద్రంలోని టాప్ జీపీఏ సాధించిన ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని మునిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో టాప్ జీపిఏ వచ్చిన ఇద్దరు విద్యార్థులు సాయికుమార్ జ్ఞానేశ్వర్‌కు ఒక్కొక్కరికి 2500 రూపాయల చెక్కును సోమవారం అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లులను శాలువాతో సన్మానించారు. సర్పంచ్ చిన్న సాయి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి కళాకారుడు డాక్టర్ విఠల్, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు .

బీసీ కమ్యునిటీ భవనాలు ఏర్పాటు చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంత్రికి వినతి

నవతెలంగాణ-తాడ్వాయి

కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో బీసీ కమ్యూనిటీ భవనాలను ఏర్పాటు, బీబీపేట మండలానికి మంజూరైన జూనియర్ కళాశాలకు బోధన, భోదనేతర సిబ్బందిని మంజూరు చేయాలని కోరుతూ సోమవారం మంత్రి కేటీఆర్‌కు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కాముని సుదర్శన్ వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిబిపేట మండలానికి నూతనంగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బోధన, బోదనేతర సిబ్బందిని ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధును లక్ష నుంచి ఐదు లక్షలకు, గృహ లక్ష్మి పథకంను మూడు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచాలని కోరారు. ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బూత్ కమిటీ ముఖాముఖిని జయప్రదం

- బోధన్ ఎమ్మెల్యే షకీల్

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని శక్కర్ నగర్ క్రీడా మైదానంలో బోధన్ నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యులతో చేపట్టే ముఖాముఖి కార్యక్రమానికి బూత్ కమిటీ సభ్యులు జయప్రదం చేయాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే షకీల్ ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈనెల 16వ తేదీన ఉదయం 9గంటలకు బీఆర్ఎస్ బూత్ కమిటీ ముఖాముఖిని జయప్రదం చేయాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్ తెలిపారు. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ క్రీడా మైదానంలో బోధన్ నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యులతో చేపట్టే ముఖాముఖి కార్యక్రమానికి బూత్ కమిటీ సభ్యులు జయప్రదం చేయాలని సూచించారు. ముఖ్యఅతిథిగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కవిత హాజరుకానున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే షిండే జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఘనంగా సన్మానాలు





బిచ్కుంద : విజయ సూచికంగా కత్తిని బహుకరిస్తున్న నాయకులు.. పిట్లం : గజమాలతో ఎమ్మెల్యేకు సత్కారం



పెద్దకొడప్‌గల్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-బిచ్కుంద/పెద్దకొడప్‌గల్/పిట్లం

జుక్కల్ శాసనసభ్యులు, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే జన్మదినం సందర్భంగా సోమవారం బిచ్కుంద మండలంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, సర్పంచులు ఘనంగా నిర్వహించారు. బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ శ్రీహరి బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే హనుమంత్ షిండే పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఎంపీపీ అశోక్ పటేల్, చైర్మన్ శ్రీహరి బాలాజీ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే హనుమంత్ షిండే గెలుపొందాలని రామ్‌మందిర్ చైర్మన్ హాజీ బాల్రాజ్ విజయసూచికంగా కత్తిని బహుకరించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో చేసుకోవాలని నాయకులు, ప్రజాప్రతినిధులు సర్పంచులు శ్రేయోభిలాషులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, సర్పంచులు అరుణ్ కుమార్, గంగారెడ్డి, కొట్టేశ్రీనివాస్, జంగం శివానందప్పా, దాసరిరాములు, సీనియర్ నాయకులు హాజీలక్ష్మణ్, రామచందర్, హనుమాండ్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే పుట్టిన రోజు వేడుకలను మండల కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మండల పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తిర్మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో సత్కారం..

పిట్లం : మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే హన్మంత్ షిండే జన్మదిన వేడుకల్లో భాగంగా భారీ గజమాలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అండర్ పాస్ బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి బైక్‌ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో భారీ గజమాల, శాలువాతో సత్కరించారు. అనంతరం మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంచి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

వర్ని, శ్రీనగర్‌లో దొంగతనాలు

నవతెలంగాణ-వర్ని

మండలంలో రోజురోజుకూ దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాళం వేసిన ఇండ్లనే టార్గెట్ చేసుకొని దొంగతనాలు చేస్తున్నారు. మండలంలోని శ్రీనగర్‌లో ఆదివారం రాత్రి ఓ కిరాణా షాప్ తలుపులు పగలగొట్టి 4 తులాల బంగారం, రూ.30 వేల నగదును దొంగిలించారు. అలాగే వర్ని మండల కేంద్రంలో ఓ మద్యం దుకాణంలో చొరబడి బీరు బాటిళ్లను, నగదును అపహరించుకుపోయారు. విషయం తెలుసుకున్న నిజామాబాద్ జిల్లా క్లూస్ టీం ఎస్ఐ రవీందర్ వేలి ముద్రలను సేకరించారు. దొంగలు వాడిన ఇనుప రాడ్లను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

నేడు వర్నికి స్పీకర్ రాక

నవతెలంగాణ-వర్ని

మండల కేంద్రంలోని బీసీలకు రూ.లక్ష ఆర్థికసాయం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు మండలాధ్యక్షులు కళాల్ గిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్ని మండలంలో 50 మందికి చెక్కులను సీసీడీ ఫంక్షన్‌హాల్‌లో పంపిణీ చేస్తారని తెలిపారు.

ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అబ్దుల్ కరీం



ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు అబ్దుల్ కరీంకు ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవడంతో పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉర్దూ, తెలుగు మీడియం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

నవతెలంగాణ-విలేకరుల బృందం



అరెస్టయిన నాయకులు

కామారెడ్డి : కార్మిక నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. కామారెడ్డి జిల్లాలో మంత్రి కేటీఆర్ సోమవారం వచ్చిన నేపథ్యంలో పలు పార్టీల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అందులో భాగంగా సీఐటీయూ నాయకులను సైతం అరెస్టు చేసి.. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పోలీసుల అక్రమ అరెస్టులు అర్ధరాత్రి 1 గంటలకు ఇండ్లలోకి వచ్చి ఆడవాళ్లు, పిల్లలు ఉన్నారని చూడకుండా అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ప్రజాస్వామికమని విమర్శించారు. మంత్రి కేటీఆర్ వస్తున్నారన్న సాకుతో ఇలా పోలీసులు దౌర్జన్యంగా కనీసం మర్యాదలు కూడా పాటించకుండా చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజా సమస్యలపై, కార్మికుల సమస్యపై నిరంతరం పోరాడే నాయకులను ఇలా చేయడం అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. అరెస్టు అయినవారిలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.రాజనర్సు, ఎల్‌హెచ్‌పీఎస్)లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గణేష్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మలోత్ నౌసిల్లల్ నాయక్ తదితరులను అరెస్టు చేశారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్..

సదాశివనగర్ : మండలంలోని కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సదాశివనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాట్మాండి సంతోష్ పాటిల్, యూత్ ప్రెసిడెంట్ కోతి లింగారెడ్డి, సీనియర్ నాయకులు జనగామ రాజును అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

గాంధారి : ప్రజా గొంతుకలైన ప్రజాస్వామ్య వాదులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ సహాయ కార్యదర్శి ఏ ప్రకాష్ అన్నారు. ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి బాలరాజు, కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులను రాత్రి రెండు గంటల సమయంలో అక్రమంగా అరెస్టు చేసి నిజాంసాగర్ మండలం పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో నూతన సిబ్బంది

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజయ్ రావు ఆధ్వర్యంలో ఎనిమిది మంది నూతన సిబ్బంది వివిధ హోదాలలో సోమవారం రెవిన్యూ శాఖ వీధి నిర్వహణలో భాగంగా బాధ్యతలు చేపట్టినట్టు తహసీల్దార్ సంజయ్ రావు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు దోమకొండ మండల రెవిన్యూ కార్యాలయానికి, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, నలుగురు రికార్డు అసిస్టెంట్లు, ఒకరు చైన్‌మెన్‌గా విధి నిర్వహణలో చేరారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ తాండ నూతన గ్రామపంచాయతీకి భూమిపూజ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కిసాన్‌తాండ గ్రామానికి రూ.20లక్షల ఎస్‌టీ, ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.20 లక్షల మంజూరు కాగా ఆ నిధులతో సర్పంచ్ మలావత్ జమున విజయ్, ఉప సర్పంచ్ పీర్ సింగ్, భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్, వీరన్న గుట్ట సర్పంచ్ గణేష్ నాయక్, బాగేపల్లి సర్పంచ్ పాముల సాయిలు, సీనియర్ నాయకులు రఫిక్, ఎంపీడీవో శంకర్, పిఆర్ఏఈ వినయ్ కుమార్, స్థానిక నాయకులు రొడ్డ లింగం, కృష్ణారావు, సత్యనారాయణ, సంజీవ్, గ్రామ కార్యదర్శి సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.

రైతులతో శాస్త్రవేత్తల సదస్సు

నవతెలంగాణ-వర్ని(చందూర్)



మండలంలోని రుద్రూర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ విశ్లేషణాత్మక తూలనం కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులతో సోమవారం సమావేశమయ్యారు. గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేదికగా గ్రామంలోని వనరులు, నేలల రకాలు, జనాభా శాతం, పంట పొలాలు సమస్యలపై చార్టులతో ప్రదర్శిస్తూ కేవీకే శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. 'నా నేల నా దేశం' వారోత్సవాల్లో భాగంగా రైతులకు భూసార నిర్వహణ, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల ప్రాముఖ్యత, నేల సారం పెంపొందించుటకు తగిన సూచనలను ఎం.సురేష్, పి.విజయ్‌కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ఎంపీపీ లావణ్య-రాంరెడ్డి, పీఏసీఎస్ అశోక్ యాదవ్, మాజీ చైర్మన్ మాధవరెడ్డి, సీఈవో భూమయ్య, ఉప సర్పంచ్ ఎల్లమ్మల శేఖర్ యాదవ్, ఏఈవో సౌజన్య, పీఏసీఎస్ డైరెక్టర్ కల్లూరి రాంరెడ్డి, మదరపు రుక్మిణీ రాంరెడ్డి, మెడిపెల్లి సాయిలు, గ్రామ రైతులు బొట్టే శంకర్, భూమయ్య సాయిరెడ్డి, మల్లారెడ్డి, సాంబశివరావు, శ్రీధర్‌రెడ్డి, సాకలి బాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్యంపై నిర్లక్ష్యమెందుకు..?

- ఎంపీపీ బుద్దె సావిత్రి
- గృహలక్ష్మి దరఖాస్తుల మాయంపై నిలదీత



వైద్యాధికారిణిని నిలదీస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-బోధన్

సాలురా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని రోగులు తమకు ఫిర్యాదులు చేస్తున్నారని బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బుద్దె సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొని వారి ప్రగతి నివేదికను వెల్లడించారు. ఈ సందర్భంగా రోగుల పట్ల పీహెచ్‌సీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సరైన వైద్యం అందించడం లేదని రోగులు తమకు ఫిర్యాదులు చేస్తున్నారని ఇలా చేయడం సరికాదని ఎంపీపీ బుద్దె సావిత్రి వైద్య సిబ్బందిని మందలించారు. కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడానికి వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు ప్రజలకు అవగాహన పరుస్తూ పర్యటించాలని వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి డాక్టర్ సమతకు సూచించారు. డెలివరీ కోసం గర్భిణీల వెంట వచ్చే ఆశావర్కర్లు వారిని డబ్బుల కోసం వేధిస్తున్నారని, వారిని ఇబ్బందులు పెడుతున్నారని హూన్స ఎంపీటీసీ శివకుమార్ సమావేశంలో ఫిర్యాదు చేశారు. హూన్స, ఏరాజ్‌పల్లి, కొప్పర్గ సబ్ సెంటర్లు త్వరలో ప్రారంభిస్తామని ఎంపీపీ తెలిపారు. గృహలక్ష్మి పథకంలో దరఖాస్తుల కోసం రేషన్ కార్డులు లేక నిరుపేదలు దరఖాస్తులు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు అధికారులకు విన్నవించారు. గత నాలుగు సంవత్సరాల నుండి రేషన్ కార్డులు మంజూరి కాకపోవడంతో, పెళ్లి అయి కొత్తగా వచ్చిన వారి పేర్లు లేకపోవడంతో గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదురైనట్లు సభ్యులు తెలిపారు. బెల్లాల్ గ్రామానికి సంబంధించిన గృహలక్ష్మి దరఖాస్తులు కొన్ని మాయమయ్యాయని దానికి కారణం ఎవరిని గ్రామ పంచాయితీ సర్పంచ్ రాజు అధికారులను నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కావున సబ్జెక్టు టీచర్లను ఖాళీలుగా ఉన్న పాఠశాలలకు పంపాలని సభ్యులు ఎంఈఓ నాగనాథ్‌ను కోరారు. ట్రాన్స్‌కో సిబ్బంది నిర్లక్ష్యం వలన నిరుపేదలకు విద్యుత్ మీటర్లు అందడం లేదని సర్పంచ్ గంగాధర్, వీరన్నపటేల్ విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంటఖుర్దు గ్రామంలో విద్యుత్ స్తంభాలు కొత్తవి బిగించాలని అడిగినా ఇప్పటికీ పట్టించుకోవడం లేదని సర్పంచ్ వీరన్న పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ ద్వారా గ్రామాలలో సీసీ డ్రైనేజ్ పక్కన కచ్చా డ్రైయిన్ నిర్మాణాలకు తీర్మానాలు పంపాలని ఎంపీడీఓ పర్భన్న సూచించారు. కమ్యూనిటీ మ్యాజిక్స్ సోఫిట్‌ల నిర్మాణానికి ప్రతి గ్రామానికి ఐదు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే బోధన్ మండలంలో 15 గ్రామాలకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశానికి ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, ఆర్టీసీ, గ్రంథాలయ శాఖ అధికారులు గైర్హాజరయ్యారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, ఎంపీడీవో పర్భన్న, ఎంపీఓ మధుకర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గద్దె దించుడే..

- కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసుల బాలరాజ్



వర్ని : కాంగ్రెస్‌లో చేరుతున్న పలువురు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)/కోటగిరి

కేసీఆర్‌ను గద్దె దించడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసుల బాలరాజ్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గంలోని పొతంగల్ మండలాధ్యక్షులు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో సుంకిని, కొడిచర్ల గ్రామానికి చెందిన 50మంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో కాసుల బాలరాజ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాగే బాన్సువాడ నియోజకవర్గంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి వారి కుమారులు అధికార పార్టీ నాయకుల అనుచరుల ఆగడాలను బాన్సువాడ ప్రజలు గమనిస్తున్నారని దీనిని సహించని అధికార పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి ఎంతో లాభమన్నారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో పాటు, గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను 500 రూపాయలకే అందిస్తూ, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తూ, రైతుబంధును ఎకరాకు పదిహేను వేల రూపాయలను అందిస్తామన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు 4000 రూపాయలు పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని దీంతో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలతో నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని రానున్న ఎన్నికల్లో సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే నియోజకవర్గంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఉంటారన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు గంగాధర్ దేశాయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, రుద్రూర్ సర్పంచ్ చంద్రశేఖర్, కోటగిరి మండలాధ్యక్షులు షహీద్, మాజీ ఎంపీపీ పవన్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు కొట్టం మనోహర్, సుంకిని హన్మంత్, బాన్సువాడ మండలాధ్యక్షులు గణేష్, కోటగిరి మండల యువజన అధ్యక్షులు మన్సూర్, పొతంగల్ పట్టణ అధ్యక్షులు సాయిలు, యువజన నాయకులు రాజు, కోటగిరి పట్టణాధ్యక్షులు అయ్యూబ్, అధికార ప్రతినిధి గుడాల నగేష్, హెగ్డోలి గ్రామధ్యక్షులు సతీష్, నార్ల రఘు, జాయినొద్దీన్, రాములు, పీఏసీఎస్ డైరెక్టర్ రెంజర్ల సాయిలు, వెంకన్న, మాజీ ఎంపీటీసీ గోవిందరావు, ఆనంద్, అహ్మద్, మాజీ వార్డ్ సభ్యులు దాసరి శ్రీనివాస్, కొట్టం గంగాధర్, భూమన్న, మన్సూర్, షోయెబ్, యాదుల్, ఫతే, అభిశేక్, పవన్, నగేష్, మల్లు గొండ, అల్తాఫ్, యశ్వంత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం..

కోటగిరి : రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుల అరాచకాలు, బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు, యువకులు విసిగి వేసారి పోయారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసుల బాలరాజ్ పేర్కొన్నారు. సోమవారం పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. పొతంగల్ మండల అధ్యక్షులు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో సుంకిని, కొడిచర్ల గ్రామానికి చెందిన 50మంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు గంగాధర్ దేశాయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, రుద్రూర్ సర్పంచ్ చంద్రశేఖర్, కోటగిరి మండల అధ్యక్షులు షహీద్, మాజీ ఎంపీపీ పవన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల, కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్.. ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-బోధన్

నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో హాస్టల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు బోధన్ ఎమ్మెల్యే నివాసంలో ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ.. బోధన్ పట్టణంలో ఐటీఐ, పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కాలేజీలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్య కోసం విద్యార్థులు హైదరాబాద్‌కు తరలుతున్నారని అన్నారు. అదేవిధంగా బోధన్ పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పెండింగ్‌లో ఉన్న రిపేర్ బిల్లులను, గత ఐదు నెలల నుంచి ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు, ఏజెన్సీలు జీతాలు ఇవ్వడం లేదని తెలిపా రు. ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు జీతాలు అందించాలని అన్నారు. ప్రైవేటు కాలేజీలలో, పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తనిఖీలు నిర్వహిం చాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ లను, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు శివాజీ, మహేష్, బాబు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రజక యువసేన నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలో రజక యువసేన నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా యువసేన సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షులు దగ్గరి నరేష్, ఉపాధ్యక్షులు జంగంపల్లి నిఖిల్, కార్యదర్శి స్వామి, సలహాదారు దగ్గరిస్వామి, దశరథ్, సతీష్, నరేష్, నవీన్, రాజశేఖర్, కిరణ్, భరత్, సంజీవ్, శ్రీకాంత్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ.. యువసేన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు శ్రీకారం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని పంట పొలాలకు వెళ్లే రోడ్ల మరమ్మతులకు స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షకిల్ ఆమీర్ ఆదేశాల మేరకు రోడ్డు మరమ్మతు పనులకు స్థానిక నాయకులు శ్రీకారం చుట్టారు. బందల్ల రోడ్డుపై మొరం పనులు చేపట్టి ఆ తర్వాత కంకర వేయనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఫిక్, రెంజల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రశాంత్, డైరెక్టర్ అగు నారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు అంజయ్య, సాయ గౌడ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ

నవతెలంగాణ-కోటగిరి

పోతంగల్ మండలంలోని కారేగం గ్రామంలో సోమవారం పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమం పశు వైద్యాధికారి సురేష్ ఆధర్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, సుధీర్ గౌడ్, గోపాల మిత్ర సాయిలు, పశుపెంపకందారులు పాల్గొన్నారు.

108లో ప్రసవం



నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రం నుంచి బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి మధులిక అనే గర్భిణీని అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. పైలెట్ రాజు, ఈఎంటి గంగారంను మధులిక కుటుంబ సభ్యులు అభినందించారు.

సర్వే నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని 17వ వార్డులో ఇంటింటికి ఆరోగ్య సిబ్బంది తిరిగి పరిసరాలు పరిశీలించారు. దోమల నివారణకు తీసుకోవలసిన మెలకువలను గ్రామస్తులు తెలిపారు. వైరల్ జ్వరాలపట్ల ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. 17వ వార్డులో ఎక్కడ కూడా జ్వరాల బారిన పడలేదని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిలువ ఉన్న నీటిని తొలగించాలని పరిసరాల పరిశుభ్రత మనకు రక్ష అని పేర్కొన్నారు. సర్వే నిర్వహించిన వారిలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, కృష్ణవేణి, సాయి కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన ప్రజలు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన కేటీఆర్ బహిరంగ సభకు సదాశివనగర్ మండలం నుంచి సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గాదారి అశోక్‌రెడ్డి, వడ్ల రాజేందర్, కమలాకర్‌రావు, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

